తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యపేట
యాద్రాద్రి భువనగిరి
సోమవారం
11 నవంబర్ 2024
పేజీలు : 08

## మునుగోడు కాంగ్రెస్ పార్టీలో
# ధిక్కర స్వరం?

- సీఎం జన్మదిన వేడుకలు నిర్వహించకపోవడం సర్వత్ర విమర్శలు?
- మంత్రి పదవి ఇస్తేనే పార్టీకి పనిచేస్తారా?
- పాత కాంగ్రెస్ వర్సెస్ ఎమ్మెల్యే వర్గం
- పార్టీలో పతాక స్థాయికి చేరిన ఆధిపత్య పోరు
- పార్టీ కోసం ఏళ్ల తరబడి పని చేస్తున్న కార్యకర్తలకు మొండి చెయ్యేనా?
- కాంగ్రెస్ పార్టీలో కేవలం ఎమ్మెల్యే వర్గానికి మాత్రమే ప్రాధాన్యత, పదవులు, పైరవీలు?
- పాల్వాయి, చలమల గత ముద్ర ఉన్న నో ఛాన్స్
- పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థులను ఎవరు నిర్ణయిస్తారు?

**మర్రిగూడ, నవంబర్ 10,( జనంసాక్షి):** మునుగోడు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో దిక్కారస్వరం వినిపిస్తుంది, మంత్రి పదవి ఇస్తేనే పార్టీకి పనిచేస్తాం లేకపోతే లేదు అన్నట్లుగా వ్యవహారం నడుస్తుంది? ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు నిర్వహించక పోవడం ఇదే ప్రధాన కారణమని తెలుస్తుంది, పాత కాంగ్రెస్ వర్గం తీవ్రంగా విభేదిస్తుంది పుట్టినరోజు వేడుకలు నిర్వహించక పోవడం పట్ల తీవ్ర అభ్యంతరం తెలిపినట్టు తెలుస్తుంది, పాత కాంగ్రెస్ వర్సెస్ ఎమ్మెల్యే వర్గంగా ఆధిపత్య పోరు నడుస్తుంది, పార్టీలో ఏళ్ల తరబడి కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని పార్టీకి మిగతా 7లో..

## పుట్టగొడుగులా పుట్టుకొస్తున్న 7లో..
## బెల్ట్ షాపులు



అస్థవ్యస్తంగా పారిశుద్ధ్యం

# ఇదేనా ప్రత్యేక అధికారుల పాలన..

- స్వచ్ఛ సర్వేక్షన్ నిర్లక్ష్యం చేస్తున్న అధికారులు
- మండలంలో పేరుకుపోతున్న చెత్తచెదారం

మిగతా 2లో..

**నిడమనూరు (జనం సాక్షి):** పంచాయతీల పరిపాలనలో సర్పంచుల పదవి కాలం ముగిసి ఆరు నెలలు గడిచింది. అప్పటినుండి ఇప్పటివరకు



# జ్ఞాపకాలు గుర్తుకొస్తున్నాయి..

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం
## చిన్ననాటి మిత్రులు ఒకే చోట కలిసిన ఆనందం
## చరవాణి లో బంధీచేసుకున్న జ్ఞాపకాలు 3



# మిర్యాలగూడ ఎమ్మెల్యేమాట బేఖాతర్

- మద్దతు ధరకు మంగళం పాడిన రైస్,మిల్లర్లు
- మద్దతు ధర పై జాయింట్ కలెక్టర్, మిల్లర్లతో స్థానిక ఎమ్మెల్యే సమావేశం శూన్యం
- తెల్లారేసరికి ధాన్యం కొనుగోలను నిలిపిన మిల్లర్లు
- ఆందోళనలతో రోడ్డు ఎక్కిన రైతన్నలు

**వేములపల్లి,నవంబర్ 10 (జనంసాక్షి) :** ఆసియాఖండంలోనేఅత్యధి కంగా రైస్ మిల్లులు కలిగి ఉన్న ప్రాంతంగా గుర్తుంపుఉండటం విదితమే. నాగార్జునసాగర్ ఆయకట్టుకు ఈ ప్రాంతం ఆయువుపట్టుగా నిలుస్తుంది. దింతో మిర్యాలగూడలో ధాన్యం కొనుగోలు ఎక్కవగా జరుగుతువుంటాయి. మిల్లు యజమానుల మాయజాలం కారణంగా ధాన్యం కొనుగోలు లో అన్నదాతలకు ప్రతి సీజన్లో రైస్ మిల్లర్ల నుంచి తిప్పలు తప్పడం లేదు.మిల్లర్లు సిండికేట్ గా మారి మద్దతు ధరకు మిగతా 3లో..



# మిర్యాలగూడ ఎమ్మెల్యే మాట బేఖాతర్

మంగళం పాడుతున్నారు మద్దతు ధర దేవుడేరుగు కాని మేము ధాన్యం కొనుగోలు చేయలేమని మిల్లర్లు చేతులేత్తెస్తున్నారు. దీంతో రైస్ మిల్లుల వద్ద వందలాది సంఖ్యలో ధాన్యం ట్రాక్టర్లు బారులు తీరి ఉన్నాయి. అంతే కాకుండా ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా రైతులు ఇక్కడికి ధాన్యంతేస్తున్నారు. ఆదివారం వేములపల్లి మండలం శెట్టిపాలెం వద్ద ప్రధాన రహదారిపై ధాన్యం ట్రాక్టర్లు నిలిచిపోయాయి. ప్రతి మిల్లు వద్ద సుమారు 50 నుంచి 100 ట్రాక్టర్లు నిలిచి ఉన్నాయి. సన్నరకం ధాన్యానికి ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర అందిచడం లేదు. క్వింటాళ్లకు రూ. 2200 నుంచి 2300 వరకు మిల్లర్లు ధర వెచ్చించికొనుగోలుచేస్తున్నారు. ఆరుగలం శ్రమించి పంటలు సాగుచేసిన రైతులు ఆదివారం ఆందోళన చేపట్టారు. ఈ నేపథ్యంలో రైస్ మిల్లులవద్దకు స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి చేరుకొని వేములపల్లి మండలంలోని రైస్ మిల్లులనుసందర్శించారు.
రైతులతోమాట్లాడిన ఎమ్మెల్యే సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఒక్కసారిగా ధాన్యం కొనుగొలు నిలిపివేత పై మిల్లర్ల యాజమానులతో మాట్లాడారు. రైతుల ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగొలు చేయాలని మిల్లర్లను కోరారు. లేని పక్షంలో తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్న మిల్లర్ లపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామనిహెచ్చరించారు. పూజ ధాన్యంకు రూ. 2320 ,చింట్లు ధాన్యంకు రూ. 2400 ధరతో కొనుగొలు చేయాలని ఎమ్మెల్యే అన్నారు. అయినప్పటికి మిల్లర్లు తక్కువ ధరకే కొనుగొలు చేస్తున్నట్లు రైతులు పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో మిల్లర్లు మద్దతు ధర కే కొనుగొలు చేయాలని శనివారం జాయింట్ కలెక్టర్ ,మిల్లర్లతో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే ఆదేశించారు. అయినప్పటికీ సమావేశం నిర్వహించిన మరుసటి రోజే ఎమ్మెల్యే,అధికారుల మాటలను బేఖాతర్ చేస్తూ మిల్లర్లు అసలుకే కొనుగోళ్ళను నిలిపివేసిఅధికారులు ,ఎమ్మెల్యే చెప్పిన మాటలను మిల్లర్లు పెడచెవున పెడుతున్నారని రైతులు వాపోతున్నారు. ఒక్కసారిగా మిల్లర్లందరూ కొనుగొలు నిలిపివేయడంపై రైతులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

### సమగ్ర కుటుంబ సర్వేకు

# ప్రజలు సహకరించాలి

## కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు మామిడి వెంకన్న గౌడ్

పెన్ పహాడ్ నవంబర్ 10 (జనం సాక్షి) :



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక విద్య ఉపాధి రాజకీయ కుల గణన సర్వేకు ప్రజలంతా సహకరించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మామిడి వెంకన్న గౌడ్, అన్నారు, ఆదివారం మండల కేంద్రంలో మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హులైన వారిని గుర్తించేందుకే ఈ సర్వే ను చేపట్టడం జరిగిందని, అదేవిధంగా డిజిటల్ కార్డులను కూడా ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. గత ప్రభుత్వంలో అర్హత లేని వారికి సంక్షేమ పథకాలు అందాయని అర్హత కలిగిన వారు ఇప్పటికీ ఇంకా సంక్షేమ పథకాలు అందక ఇబ్బంది పడుతున్నారని ప్రతి ఒక్కరికి న్యాయం చేయడం కోసమే ప్రభుత్వం ఈ సర్వే చేపట్టిందన్నారు. ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు రెండు లక్షల రుణమాఫీ, మహిళలకు గృహ జ్యోతి,ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం సౌకర్యం, సబ్సిడీ గ్యాస్ పథకం అమలు చేయడం జరిగిందని రైతు భరోసా పథకాన్ని కూడా అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు అందించేందుకు ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు దీంతోపాటు ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ప్రతిపక్ష పార్టీల మాటలు నమ్మొద్దని ప్రజలు సహకరిస్తేనే అన్ని సంక్షేమ పథకాలు అమలు చేసేందుకు ప్రభుత్వం ముందుకెళ్తుందని అన్నారు...

# జ్ఞాపకాలు గుర్తుకొస్తున్నాయి..

చిట్యాల నవంబర్ 10 (జనం సాక్షి)
విద్యార్థి దశలో మరుపురాని జ్ఞాపకాలను నెమరు వేసుకునే ఆత్మీయ సమ్మేళనాన్ని ఎన్నటికీ మర్చిపోలేమని పలువురు పూర్వ విద్యార్థులు అన్నారు. చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న 2005-06 పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. పూర్వ విద్యార్థులు దాదాపు 18 సంవత్సరాల తర్వాత కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి.నాడు పాఠశాలలో గడిపిన మధుర స్మృతులను, జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకుని సంతోషంగా గడిపారు. చిన్ననాటి కబుర్లు చెప్పుకుంటూ వారి యోగక్షేమాలను పంచుకున్నారు. ఆటపాటలు డ్యాన్సుతో సందడి చేశారు. ఇలాంటి స్నేహబంధం కలకాలం కొనసాగిద్దామని ఇకనుంచి అందరం టచ్ లో ఉండాలంటూ ఫోన్ నెంబర్లు తీసుకోవడంతో పాటు మధుర జ్ఞాపకాలను తమ సెల్ ఫోన్లలో బంధించుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ 18 సం.ల తరువాత తమను పిలించి ఇంతటి తీపి జ్ఞాపకాలను తిరిగి ఆస్వాదించేలా చేయడం, ప్రతి విద్యార్థి ఉన్నత స్థానంలో ఉండడం చాలా సంతోషంగా ఉందన్నారు. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ ఉపాధ్యాయులుగా మమ్మల్ని ఎంతో తీర్చి దిద్ది మేము స్థిరపడడానికి ఎంతో దోహధ పడ్డారని ఉపాధ్యాయుల సేవలను కొనియాడారు. ఈ సందర్భంగాఉపాధ్యాయులు రవీందర్, అంజయ్య, నర్సిరెడ్డి, కస్తూరి, శ్రీనివాస్ లని శాలువాతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సాగర్ల లింగస్వామి, కంబంపాటి సతీష్, అంతటి నాగరాజు, వెంకటేష్, విష్ణు, వరలక్ష్మి, స్వప్న, మహేష్, నరేందర్,శ్రీనివాస్, మహేందర్,మల్లేష్, లింగస్వామి నాగరాజు,నరేష్,రామస్వామి, శంకర్,మధు,జ్యోతి, ఝాన్సీ, వరమ్మ,శోభ, స్వాతి,రోజా, రాధా,సౌజన్య,అలివేలు, రుక్మిణి,స్వప్న, సరిత, మాధవిలత, సత్యనారాయణ, రమేష్,భాస్కర్,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## బోరింగ్ తండాలో మధ్య నిషేధం పై ర్యాలీ

**బెల్ట్ షాపులు బంద్ చేయాలంటూ ఆందోళన..**

**మధ్యం అమ్మినా తాగినా జరిమాణాలు విధించనున్నట్లు తీర్మానం..**



ఆత్మ కూర్ ఎస్ నవంబర్ 10 (జనంసాక్షి): మద్యపానం వల్ల తండాలలో ఏడాదికి వందల మంది అనారోగ్యపాలై మృతి చెందు తున్నారని తండాలో మద్యపాన నిషేధం చేయించాలని మహిళా సంఘాలు యువజన సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం ర్యాలీ నిర్వహించారు. గ్రామంలో ఎంతో మంది మద్యం కారణంగా అనారోగ్యాలపాలౌతున్నారని వెంటనే బెల్ట్ షాప్ లను తొలగించాలని డిమాండ్ చేశారు. బెల్ట్ షాప్ ల వారికి బంద్ చేయాలని ముందు శాంతియుతంగా తెలిపారు. గ్రామపంచాయతీ కార్యదర్శి గత నాలుగు రోజుల క్రితం నోటీసులు ఇచ్చినప్పటికీ బెల్ట్ షాపులు కొనసాగిస్తున్నారని వెంటనే బెల్ట్ షాపులు బంద్ చేయకపోతే ఉన్నతాధికాలకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. అధికారుల సైతం వెంటనే గ్రామంలో బెల్ట్ షాపుల నిర్వహణ మానిపించకపోతే ప్రభుత్వ కార్యాలయం ముందు రోడ్డుపై ఆందోళన చేస్తామని ఈ సందర్భంగా మహిళా సంఘాలు తెలిపారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించి బస్సు సెంటర్ వద్ద సమావేశం ఏర్పాటు చేసి గ్రామంలో మద్యం అమ్మినట్లయితే జరిమానాలు విదించాలని ఎకగ్రీవ తీర్మానం చేశారు. అధికారులు బెల్ట్ షాప్ లు బంద్ చేయించకపోతే గ్రామంలో వివాదాలు ఘర్షణలు తలెత్తే అవకాశం ఉందని తెలిపారు. ఈ ఉద్యమానికి మండల జేఏసీ మద్దతు తెలిపింది.

## టిఎస్ యుటిఎఫ్ మండల నూతన కార్యవర్గంఎన్నిక

**అధ్యక్షుడు కుంచం.రాంబాబు,ప్రధానకార్యదర్శి అందే.సైదయ్య,**





మాడ్గులపల్లి, నవంబర్ 10 (జనంసాక్షి): టిఎస్, యుటిఎఫ్ 2024 - 25మాడ్గులపల్లి మండల నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా కుంచం. రాంబాబుజెడ్పిహెచ్ఎస్, తోపుచర్ల, ప్రధానకార్యదర్శిగా అందే. సైదయ్య- ఎంపీయుపిఎస్ గజాలపురం, ఉపాధ్యక్షులుగా శేఖర్ రెడ్డి-జడ్పీహెచ్ఎస్,తోపుచర్ల,జానీ బేగం-ఎంపీయుపిఎస్ చిరుమర్తి, కోశాధికారిగా కె.రాధిక-జడ్పీహెచ్ఎస్ ఇందుగుల తోపాటు ఎఫ్ డబ్ల్యూఎఫ్ కన్వీనర్ గా జి .సతీష్-ఎంపీయు పిఎస్,చిరుమర్తి, లనుఎన్నుకున్నట్టుటిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎడ్ల సైదులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయడం కోసం టీఎస్ యుటిఎఫ్ లో సభ్యులుగా చేరి ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి కృషి చేయాలన్నారు. ప్రభుత్వం విద్యారంగాన్నిపరిరక్షిం చాలంటే మళ్ళీరెండోసారి ఎమ్మెల్సీగా అలుగుబెల్లి. నర్సిరెడ్డినిగెలిపించాల్సిన అవసరం ఉందన్నారు. నూతన కార్యవర్గం ప్రభుత్వ విద్యాసంస్థల పరిరక్షణ కృషి చేయాలని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ నాయకులు ఆనంద్ కుమార్, శ్యామ్, యాదయ్య, దానయ్య, జిల్లా కోశాధికారి నర్రా శేఖర్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు అరణ, సత్తయ్య, వెంకటయ్య, కొట్యా, జగన్, ఆలీ, మధుసూదన్, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

# బహుజన చక్రవర్తి పోరాట వీరుడు సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్

**విగ్రహ ఆవిష్కరణ, వన సమారాధనలో పాల్గొన్న రాగమయి, దయానంద్**



పెనుబల్లి, నవంబర్ 10(జనంసాక్షి)
బహుజన చక్రవర్తి గోల్కొండ కోటను ఏలిన తొలి బహుజన వీరుడు శ్రీ సర్ధార్ సర్వాయి పాపన్న మహారాజ్ గౌడ్ అని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి అన్నారు, ఆదివారం రాగమయి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టట్ మట్టా దయానంద్ లు పెనుబల్లి గ్రామంలో పెనుబల్లి గ్రామ గౌడ సంఘ ఏర్పాటు చేసిన శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ విగ్రహన్ని ఆవిష్కరణచేశారు, ఈ సందర్బంగా వారు సర్దార్ సర్వాయి పాపన్న పోరాట ఘన చరిత్ర గురించి ప్రజలకు వివరించారు, అనంతరం ఎం ఎల్ ఎ రాగమయి మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గంలోని గౌడ సోదర కుటుంబాలకు నిత్యం అందుబాటులో ఉంటామని,వారి సమస్యల పరిష్కారం కోసం అన్ని విధాల సహకరిస్తామని,త్వరలో మరికొన్ని కాటమయ్య రక్షణ కిట్లు గౌడ సోదరులకు అందిస్తామని,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గౌడ కుటుంబాలకు అండగా ఉంటుందని తెలియజేశారు,అనంతరం పెనుబల్లి మండల గౌడ సంఘం కార్తీక మాస వనసమారాధన మహెూత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, పెనుబల్లి మండల గౌడ సంఘం అధ్యక్షులు,గౌడ సంఘం కమిటీ సభ్యులు,విగ్రహ కమిటీ సభ్యులు,విగ్రహ దాతలు, మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# హామీల అమలులో కాంగ్రెస్ విఫలం

## బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు

భద్రాచలం, నవంబర్ 10 (జనంసాక్షి):
 కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలు కొరకు ప్రజలను చైతన్యవంతుల్ని చేయాలని, గ్రామ గ్రామనా ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని హామీల అమలులో ప్రభుత్వం పూర్తిగా విఫలం కావడంతో ప్రజలు ఏమి కోల్పోయారో అర్థం చేసుకున్నారని అని మాజీ ఎమ్మెల్యే, జిల్లా పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. నియోజకవర్గ స్థాయిలో అన్ని పంచాయతీలలో పార్టీ బలంగా ఉందని, రాబోయే స్థానిక ఎన్నికల్లో అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ వ్యతిరేక విధానాలే టిఆర్ఎస్ ను గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎవరు అధైర్యపడవద్దు అని భవిష్యత్తులో కేసీఆర్ ముఖ్యమంత్రి గా మళ్ళీ ప్రమాణ స్వీకారం చేస్తారని, పార్టీని కష్ట కాలం లో వదిలిపెట్టి న ఎంత పెద్ద వారినైనా తిరిగి పార్టీలోకి తీసుకునే పరిస్థితి ఉండదని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్, మానే రామకృష్ణ, వాజేడు మండల అధ్యక్షులు పెనుమల్లు రామకృష్ణ రెడ్డి, వెంకటాపురం మండల అధ్యక్షులు గంప రాంబాబు, చర్ల మండల కన్వీనర్ దొడ్డి తాతారావు, ఐనవోలు పవన్ కుమార్, దుమ్ముగూడెం మండల కన్వీనర్ కణితి రాముడు, ఎండి జానీ పాషా, భద్రాచలం మండల కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్. రేపాక పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# దోపిడి లేని సమాజం ఎర్రజెండాతోనే సాధ్యం

## హామీలతో మోసగిస్తున్న పాలకులు

## పాలకుల వైఫల్యాలపై ఉద్యమాలు - సీపీఐ(ఎం) నేతలు పీ.సోమయ్య, నున్నా నాగేశ్వరరావు





కారేపల్లి, నవంబర్10(జనంసాక్షి) :
దోపిడిలేని సమాజం ఎర్రజెండాతోనే సాధ్యమని సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు పీ.సోమయ్య అన్నారు. సీపీఐ(ఎం) సింగరేణి మండల మహాసభ ఆదివారం దమ్మాలపాటి వెంకటేశ్వర్లు నగర్, భూక్య జగ్యా, రేపాకుల లాలయ్య ప్రాంగణంలో ఉత్సహభరిత వాతావరణంలో జరిగాయి. ఈ మహాసభకు తలారి దేవప్రకాశ్, దాసరి మల్లయ్య, సూరబాక ధనమ్మ అధ్యక్షత వర్గం వ్యవహరించిన ఈ సభలో పీ.సోమయ్య మాట్లాడుతూ పెట్టుబాడిదారి, రాచరిక రాజ్యాంగాలు కల దేశాల ఆర్ధిక వ్యవస్థలు కూప్పకూలి పోతున్నాయని ప్రత్యామ్నాయంగా సోషలిజం, కమ్యూనిజం వ్యవస్థలు ఏర్పాడుతున్నాయన్నారు. శ్రీలంక, నేఫాల్, లాటిన్ అమెరికా దేశాలలో సోషలిజం ప్రజా సమస్యలను పరిష్కరిస్తుందన్నారు. సోషలిస్టు చైనా ప్రపంచ ఆర్ధిక వ్యవస్థను శాసించే స్థాయికి ఎదిగిందన్నారు. పెట్టుబడిదారి విధానంలో ప్రజా ప్రయోజనాలకన్న పెట్టుబడిదారుల ప్రయోజనాలకు పాలకులు పరితపిస్తారన్నారు. భారతదేశాన్ని ఆ దిశగా ప్రధాని మోడీ నడిపిస్తున్నారన్నారు. మోడీ విదేశి పర్యటనలు కేవలం ఆదాని, అంబానీల ఆర్ధిక ప్రయోజనాలను కాపాడటానికి చేసుకుంటున్న ఒప్పందాలని విమర్శించారు. బూర్జువా పార్టీలు తమ అధికారం కోసం హామీలతో ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. కేంద్రంలోని బీజేపీ అవినీతి రూపుమాఫీ రూ.75లక్షల కోట్లు నల్లడబ్బును తెచ్చి ప్రజలను పంచుతానని వంచించిందన్నారు. దానికోసం ప్రజలను జన్‌ధన్ ఖాతాల పేరుతో ఖాతాలు తెరిపించి ప్రజల చేత బ్యాంకులకు రూ.లక్ష కోట్లు ఆదాయం వచ్చేలా చేసిందన్నారు. ప్రజల డబ్బును ఎస్‌బీఐ ద్వారా ఆదానికి రూ. 12 లక్షల కోట్లు అప్పులిప్పించారన్నారు. 2కోట్లు ఉద్యోగాలు ఊసే వేదన్నారు. మతం పేరుతో రెచ్చగట్టి అధికారంను కాపాడుకోవటానికి మోడీ ప్రయత్నిస్తున్నారని ఇది ఎల్ల కాలం సాగదన్నారు. రాష్ట్రంలో నీళ్లు,నిధులు, నియామకాలతో పేరుతో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కుటుంబపాలన, కాళేశ్వరం అవినీతి, బిడ్డ మద్యం కుంభకోణం, ప్రజలకు ఇచ్చిన హామీల నెరవేర్చక పోవటంతో ప్రజలలో పలుచనైనారన్నారు. రెట్టింతల సంక్షేమ మంటూ నోటికి వచ్చిన హామీలిచ్చి అధికారం చేపట్టిన కాంగ్రెస్ ఏడాదికే చతికిల పడిందన్నారు. ప్రజలలో అసంతృప్తి పెరిగిపోతుందని, పాలన వైఫల్యాన్ని కప్పిపుచ్చటానికి హైడ్రా, మూసి ప్రక్షాళన అంటూ ప్రజలను పక్కదారి పట్టించే ఎత్తుగడలు వేస్తున్నారన్నారు. దేశంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో బలమైన ఉద్యమాలు నిర్మించటానికి అవకాశాలు ఉన్నాయన్నారు. క్షేత్రస్థాయిలో బలమైన ఉద్యమాలను నిర్మించి ప్రజలను భాగస్వామ్యం చేయాలని పార్టీ సభ్యులను కోరారు. అనంతరం మండల కార్యదర్శి కే.నరేంద్ర కార్యదర్శినివేదికను ప్రవేశపెట్టారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్యా వీరభద్రం, బొంతు రాంబాబు, మూడ్ శోభన్, జిల్లా కమిటీ సభ్యులు మెరుగు సత్యనారాయణ, కొండబోయిన నాగేశ్వరరావు, దుగ్గి కృష్ణ, తాళ్లపల్లి కృష్ణ, రేపాల శ్రీనివాస్, మెరుగు రమణ, చింతల రమేష్, వజ్జా రామారావు, వడ్డె అజయ్‌బాబు, బానోత్ భారతి, అంబటి శ్రీనివాసరెడ్డి, బాదావత్ శ్రీను, ముక్కా సీతారాములు, సదానందం, లక్ష్మినర్సయ్య, బానోత్ బన్సీలాల్, మోత్కూరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.





# ఎన్యుమరేటర్లకు పూర్తి సమాచారం ఇచ్చి సహకరించాలి

సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి ):పట్టణంలో జరుగుచున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు పట్టణ ప్రజలు సహకరించి ఎన్యుమరేటర్లకు పూర్తి సమాచారం ఇవ్వాలని మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్ అన్నారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని 39వ వార్డులో జరుగుచున్న సర్వేను పరిశీలించి ఎన్యుమరేటర్లకు తగు సూచనలు సలహాలు ఇచ్చారు.వార్డు కౌన్సిలర్ మొరిశెట్టి సుధారాణి శ్రీనివాస్ తమ వార్డులో జరుగుతున్న సర్వేను కమిషనర్ తో కలిసి పరిశీలించారు.గృహ యజమానులు తప్పనిసరిగా తమ కుటుంబ సభ్యుల ఆధార్ కార్డు, రేషన్ కార్డు, వ్యవసాయ భూమి ఉన్న వారు ధరణి పాస్ బుక్ నెంబర్ సర్వేలో ఎంట్రీ చేయించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, డీలింగ్ అస్సిటెంట్ గోపారపు రాజు, ఎన్యుమరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటి కుటుంబ సర్వేకు అందరూ సహకరించాలి

**ఎన్యుమరేటర్లు ఇంటికి వచ్చేసరికి సరైన పత్రాలతో సిద్ధంగా ఉండండి..**

**వై. సుదర్శన్ దేవరకొండ మున్సిపల్ కమిషనర్**

దేవరకొండ,నవంబర్ 10(జనంసాక్షి): ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేకు పట్టణ ప్రజలందరూ సహకరించాలని దేవరకొండ మున్సిపల్ కమిషనర్ వై. సుదర్శన్ పేర్కొన్నారు. ఆదివారం కుటుంబ సర్వే లో భాగంగా సిబ్బందితో కలిసి సర్వేను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ సర్వే చేస్తున్న సిబ్బంది ఎలాంటి పొరపాట్లు జరగకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం సదుద్దేశంతో ప్రారంభించిన సర్వేలో జనం భాగస్వాములు కావాలన్నారు. ఈ సర్వకు సంబంధించి ప్రభుత్వం ప్రజల నుండి ఎలాంటి ఓటిపి చెప్పమని అడగడం, లింకులు పంపడం జరగదని సైబర్ నెరగాల ఉచ్చులో పడకుండా జాగ్రత్తలు వహించాలన్నారు. ఎన్యుమరేటర్లు తమ ఇంటికి వచ్చే లోపు సరైన పత్రాలతో సిద్ధంగా ఉండి, సర్వేకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తో పాటు మున్సిపల్ సిబ్బంది ప్రేమ్, తదితరులు పాల్గొన్నారు.



# ఇంటింటి కుటుంబ సర్వే సమర్థవంతంగా నిర్వహించాలి

## అంకతి సత్యం



నిడమనూరు ( జనం సాక్షి)
ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం అన్నారు. మండల కేంద్రంలో ఏనుమారేటర్లు నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని ఆదివారం ఆయన పరిశీలించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేల్లో మండలంలోని అన్ని కుటుంబ సభ్యుల వివరాలను సమర్థవంతంగా నమోదు చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎనుమరేటర్లు మండల వ్యవసాయ అధికారి మున్నికృష్ణ,మండల కాంగ్రెస్ నాయకులు ముంగి శివ మారయ్య, ఉన్నం చిన్న వీరయ్య, మేరెడ్డి వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

## రహదారిపై ట్రాక్టర్ బోల్తా తప్పిన పెను ప్రమాదం



కోదాడ,జనంసాక్షి:
రహదారిపై ధాన్యం లోడు ట్రాక్టర్ బోల్తా పడిన ఘటన మండల పరిధిలోని చనుపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. రైతుల వివరాల ప్రకారం జక్కపల్లి గ్రామానికి చెందిన కొత్త లక్ష్మారెడ్డి చన్నుపల్లి నుండి త్రిపురవరానికి ధాన్యం లోడుతో వెళుతుండగా ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడినట్టు తెలిపారు. ట్రాక్టర్ డ్రైవర్ కు ఎలాంటి ప్రాణాపాయం జరగలేదని ప్రాణాలతో బయటపడినట్టు అన్నారు. ట్రాక్టర్ పొలంలో బోల్తా పడడంతో ధాన్యం నేలపాలై తీవ్ర నష్టం జరిగిందని రైతు ఆవేదన వ్యక్తం చేశారు.

# కుటుంబ సర్వేలో వికలాంగులను విస్మరించిన ప్రభుత్వం

**వైకల్యం రకాన్ని గుర్తించకుండా రూపొందించిన సర్వే పత్రం**

**వెంటనే సర్వే పత్రాన్ని మార్చి, వైకల్యం రకాన్ని గుర్తించాలి**

**ఎన్.పి.ఆర్.డి జిల్లా కమిటీ డిమాండ్**

రామన్నపేట, నవంబర్ 10 (జనంసాక్షి):
కుటుంబ సర్వేలో వికలాంగుల వైకల్యం రకాన్ని గుర్తించకుండా రూపొందించిన సర్వే పత్రాన్ని మార్చి, వైకల్యం రకాన్ని గుర్తించిన పత్రంతో సర్వే నిర్వహించాలని ఎన్.పి.ఆర్. డి జిల్లా కమిటీ డిమాండ్ చేశారు. వికలాం గుల హక్కుల జాతీయ వేదిక యాదాద్రి భువనగిరి జిల్లా ముఖ్య నాయకుల సమా వేశం ఆదివారం నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు స్వరూపంగా ప్రకాష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి కుటుంబ సర్వే పత్రంలో వికలాంగుల వైకల్యం రకాన్ని తెలియజేసే గడియ లేకుండా సర్వే పత్రాన్ని ముద్రించడం వల్ల వికలాంగుల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి తెలియ వస్తుందని వారు ఈ సందర్భంగా దుయ్యబట్టారు. 21 రకాల వైకల్యాలకు ధ్రువపత్రాలు జారీ చేయాలని, తీవ్ర వైకల్యం ఉన్న వికలాంగులకు 25 వేల పెన్షన్ ఇవ్వాలని చట్టం చెబుతుందని, వికలాంగుల సంఖ్యను లెక్క తేల్చకుండా వారికి ఇచ్చే పెన్షన్ ఏ విధంగా అందిస్తారని, ప్రభుత్వం హామీ ఇచ్చిన 6000 పెన్షన్ అమలు ఏ విధంగా



సాధ్యమవుతుందని వారు ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇకనైనా ప్రభుత్వం మేలుకొని సమగ్ర కుటుంబ సర్వే పత్రంలో వికలాంగుల వైకల్యం రకాన్ని చేర్చి సర్వే నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లెపల్లి స్వామి జిల్లా కోశాధికారి కొత్త లలిత తదితరులు పాల్గొన్నారు.

## కారేపల్లిలో సీపీఐ(ఎం) భారీ ర్యాలీ

**ఆకట్టుకున్న కోలాట దళం**



కారేపల్లి, నవంబర్10(జనంసాక్షి) :
సీపీఐ(ఎం) సింగరేణి మండల మహాసభల సందర్భంగా ఆదివారం కారేపల్లిలో భారీ ర్యాలీ జరిగింది. కారేపల్లి బస్టాండ్ సెంటర్లో పార్టీ పతాకాన్ని సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు పీ.సోమయ్య అవిష్కరించి ర్యాలీని ప్రారంభించారు. పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు ర్యాలీ ముందు నడుస్తుండగా మహిళా కోలాట దళం విన్యాసాలతో ర్యాలీ ఆకట్టుకుంది. సభ ప్రాంగణం వైఎస్ఎన్ గార్డెన్‌కు ర్యాలీ చేరుకుంది. అమరుల స్తూపం వద్ద నివాళ్లు అర్పించారు. సభ ప్రాంగణంలో ఇటివల మృతి చెందిన జాతీయ, రాష్ట్ర, స్థానిక నాయకుల పోటోలను ఉంచి నివాళ్లు ఆర్పించారు. కళాకారులు ఆదెర్ల శంకర్, టీ.నాగేంద్రబాబులు ఆలపించిన పాటలు ఆకట్టుకున్నాయి. ఈకార్యక్రమంలో నాయకులు కే.ఉమావతి, రేగళ్ల మంగయ్య, కేసగాని రాంమూర్తి, రావూరి వెంకటేశ్వర్లు, గుర్రం వెంకన్న, భాగం వెంకటప్పారావు, వల్లభినేని మురళి, ఎస్కె.సైదులు, మన్నెం బ్రహ్మయ్య, వై.రవి, కొండలరావు, కేలోత్ రవి, దారావత్ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## సీపీఎం మండల కార్యదర్శి గా కే. నరేంద్ర

## ఎస్ఎఫ్ఐ నుండి సీపీఐ(ఎం) కార్యదర్శిగా ప్రస్తానం

కారేపల్లి, నవంబర్10(జనంసాక్షి) :
సీపీఎం కారేపల్లి మండల కార్యదర్శి గా కే. నరేంద్ర ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఆదివారం కారేపల్లిలో జరిగిన మండల మహాసభలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. కార్యదర్శి కే.నరేంద్ర తో పాటు మరో 20 మందితో కమిటీని ఎన్నుకున్నారు. ఎర్రబోడు గ్రామానికి చెందిన నరేంద్ర మండల కార్యదర్శిగా మూడో పర్యాయం ఎన్నికైనారు. ఎస్ఎఫ్ఐలో ఉద్యమనాయకునికి ప్రస్తానం ప్రారంభించిన కే.నరేంద్ర, ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ, సీఐటీయు రంగాలలో పనిచేసి సింగరేణి సీపీఎం మండల కార్యదర్శి గా వరసగా మూడు సార్లు ఎన్నికైనారు.





## ప్రజాపోరాటాలకు ప్రాణాలు ఫణంగా పెట్టారు

**ఎన్డీ ఆధ్వర్యంలో అమరవీరుల దినోత్సవం**

కారేపల్లి, నవంబర్10(జనంసాక్షి):
ప్రజా పోరాటలకు తమ ప్రాణాలు ఫణంగా పెట్టి ఎందరో పోరాటయోధులు అమరులైనారని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి వై.ప్రకాశ్ అన్నారు. ఆదివారం కారేపల్లి మండలం పేరుపల్లిలో అమరవీరులు పెద్దబోయిన వెంకటేశ్వర్లు, బోళ్ళ లింగన్న, గురుస్వామి, ముదిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, పానుగంటి లక్ష్మారెడ్డి, సంగ రాములు, ధనసరి సమ్మన్న ల సంస్మరణ సభను నిర్వవహించారు.ఈసందర్భంగా వై.ప్రకాశ్ మాట్లాడుతూ భూస్వామ్య పటేల్, పట్వారీ వ్యవస్థ, పాలేరుల వేతనాలు, కూలీ రేట్లు, పంటలకు గిట్టుబాటు ధర, పోడు భూముల వంటి అనేక పోరాటాలు ఈ ప్రాంతంలో జరిగాయన్నారు. వీటిలో భాగస్వామ్యులైన అమరుల త్యాగఫలితం నేడు అనుభవిస్తున్నామన్నారు. ప్రజా సమస్యలపై అమరుల స్ఫూర్తితో పోరాడితేనే పరిష్కారం అవుతాయన్నారు. అంతకు ముందు పార్టీ పతాకాన్ని బైరుమళ్ళ లక్ష్మయ్య జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీ నాయకులు కంచర్ల శ్రీనివాసరెడ్డి, ఆలెం గురవయ్య, ఆలెం చంద్రయ్య, ధనసరి రాంబాబు, సర్వయ్య, సంగ స్వామి, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ దివ్యాంగుల ఉద్యోగుల సమాఖ్య అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

ఖమ్మం టౌన్, (జనంసాక్షి):
తెలంగాణ దివ్యాంగుల ఉద్యోగుల సమాఖ్య అసోసియేషన్ రాష్ట్ర కమిటీ సూచనల మేరకు ఖమ్మం జిల్లా శాఖ సర్వసభ్య సమావేశం స్థానిక రోటరీ నగర్ పాఠశాల నందు ఆదివారం నిర్వహించారు. ఇప్పటివరకు అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా పని చేస్తున్నటువంటి మందుల ఈదయ్య, తిగుళ్ళ శ్రీనివాసరావు లను రాష్ట్ర కమిటీలోకి తీసుకుంటున్నందున వారి స్థానంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. అసోసియేషన్ అధ్యక్షులు గా బానోత్.నాగులు, ప్రధాన కార్యదర్శి గుండెల.మల్లేశ్వరరావు, కోశాధికారి నాచర్ల పృథ్వీ, సహాధ్యక్షులు బొల్ల వేంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు గోవింద కృష్ణయ్య, జె.శ్రీనివాసరావు , కేఎంసి ఎల్లయ్య,జయరాం, మహిళా కార్యదర్శి గా ఉపేంద్ర (ఎస్సీ కార్పొరేషన్) , జాయింట్ సెక్రటరీలు గా గుగులోత్. మోహన్, గరిక.సాంబశివరావు, బొడ్డు.వెంకటేశ్వర్లు, ఆర్గనైజింగ్ సెక్రటరీ లు నారాయణ రావు , ఈసీ మెంబర్స్ లు గా రామకృష్ణ, జె.గణేష్,రమాదేవి,కృష్ణ ప్రసాద్, రాజేష్ కుమార్ లను ఎన్నుకున్నారు.




## టీఎస్‌యూటీఎఫ్ గుర్రంపోడు నూతన కమిటీ ఎన్నిక

గుర్రంపోడు మండలం నవంబర్ 10 (జనంసాక్షి)
తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ గుర్రంపోడు మండల నూతన కమిటీని శనివారం రోజు నల్గొండలోని యుటిఎఫ్ భవన్లో జరిగిన మండల మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది.
అధ్యక్షులుగా కోదాటి మధుసూదన్, ప్రధాన కార్యదర్శిగా భూతం సైదులు, ఉపాధ్యక్షులుగా A.యాదగిరి, మహిళా ఉపాధ్యక్షులుగా పి. విజయనిర్మల, కోశాధికారిగా ఎం సురేష్ ఎన్నికైనారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు ఎడ్ల సైదులు , ఎన్నికల అధికారిగా J.అరుణ, శేఖర్ రెడ్డి, P.శ్యాం కుమార్, గ్యార నరసింహ సీనియర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఫుట్ బాల్ జిల్లా జట్టుకు ఎంపికైన పిట్టలగూడెం మైనారిటీ గురుకుల కళాశాల విద్యార్థి

గుర్రంపోడు మండలం నవంబర్: 10 (జనంసాక్షి):
గుర్రంపోడు మండలం పిట్టల గూడెం మైనారిటీ బాలుర గురుకుల కళాశాల విద్యార్థి ఫయాజ్ మాలిక్ ఉమ్మడి నల్లగొండ జిల్లా ఫుట్ బాల్ జట్టుకు ఎంపికయ్యాడు.శనివారం నల్లగొండ లోని డాన్ బోస్కో కళాశాలలో జరిగిన ఎస్జీఎఫ్ అండర్-19 పోటీల్లో ఫయాజ్ మాలిక్ ప్రతిభ కనబరిచాడు.జిల్లా జట్టుకు ఎంపికైన ఫయాజ్ మాలిక్ ను కళాశాల ప్రిన్సిపాల్ మహమ్మద్ ఫారూక్,డిప్యూటీ వార్డెన్ సయ్యద్ మియా, అధ్యాపకులు గోవర్ధన్, వేణుగోపాల్, వెంకన్న, పిఈటీ శ్రీను,హెల్త్ అసిస్టెంట్ శ్రీనయ్య లు అభినందించారు.



## చేప పిల్లలు పోసింది గోరంత..

# లెక్కలు కొండంత..!

- నాసిరకం చాప పిల్లలు వదిలిన వైనం
- కాంట్రాక్టర్,మత్స్యశాఖ అధికారుల కుమ్మక్కు





పి.ఏ.పల్లి,నవంబర్ 10 (జనంసాక్షి): తెలంగాణ ప్రభుత్వం మత్స్య కార్మికుల ఉపాధి కొరకు ఉచిత చేప పిల్లలను పంపిణీ చేస్తుంది.ఆదివారం నాడు అక్కంపల్లి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ యందు జిల్లా మత్స్య శాఖ అధికారి సుచరిత,స్థానిక మత్స్య కార్మికులతో కలిసి చేప పిల్లలను వదిలారు.అయితే సదరు కాంట్రాక్టర్,జిల్లా మత్స్య శాఖ అధికారులు కుమ్మక్కై నాసిరకం చేప పిల్లలను వదిలారని స్థానిక మత్స్య కార్మికులు ఆరోపిస్తున్నారు. రిజర్వాయర్లో చేప పిల్లలు పోసే సమయంలోనే వందల సంఖ్యలో చనిపోయి ఉన్నాయని,చేప పిల్లలు పోసింది గోరంత.. లెక్కలు కొండంత అని మత్స్య కార్మికులు గుసగుసలాడుకుంటున్నారు.చేప పిల్లలు పోసే విషయంలో లెక్కలు చాలా తేడా ఉన్నాయని, రిజర్వాయర్లో కనీసం 50% చేప పిల్లలను కూడా వదలలేదని కాంట్రాక్టర్,మత్స్య శాఖ అధికారులు కుమ్మక్కై ప్రభుత్వ సొమ్మును కాజేస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు.కాంట్రాక్టర్,మత్స్యశాఖ అధికారులు బతకడానికే తప్ప వాటితో మాకు ఒరిగేదేమీ లేదన్నారు.ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ అధికారులు,మత్స్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.కొసమెరుపు ఏంటంటే మత్స్యశాఖ అధికారులు వారికి నచ్చిన వారిని మాత్రమే కొంతమందిని తీసుకొని వచ్చి రిజర్వాయర్లో చేప పిల్లలను వదిలారు.ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు దృష్టి పెట్టి నాసిరకం చేప పిల్లలు వదిలిన వైనంపై మత్స్యశాఖ,సదరు కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని కార్మికులు కోరుతున్నారు.



## లైసెన్స్ లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తే చర్యలు తీసుకోవాలి: సిపిఐ

నేరేడుచర్ల,నవంబర్10 (జనంసాక్షి): జిల్లా వ్యాప్తంగా లైసెన్స్ లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తున్న మధ్య దళారీల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు,తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు కోరారు.ఆదివారం ఆయన నేరేడుచర్ల సిపిఐ కార్యాలయం ప్రజాభవన్ లో మాట్లాడుతూ అధికారుల అండదండలతో దళారుల హవా నడుస్తుందని, లైసెన్స్ లేని దళారి వ్యాపారుల చేతిలో రైతులు మోసపోకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. క్వింటాకు రూ.2450 లకు పైగా ఉన్న ధాన్యం ధర ఒక్కసారిగా క్వింటాకు రూ.150లు తగ్గించటం సరికాదన్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి క్వింటాకు రూ.2500 లు వచ్చేలా తగు చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సమావేశంలో పట్టణ సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శీను తదితరులు పాల్గొన్నారు.



### కాళోజి కవిత పోటీల్లో కొత్తగూడెం వాసికి

## జాతీయ ప్రతిభా పురస్కారం..

తుంగతుర్తి నవంబర్ 10(జనం సాక్షి) మండల పరిధిలోని కరివిరాల కొత్తగూడెం గ్రామానికి చెందిన కవి సినిగేయ రచయిత ఉప్పుల వెంకన్న (అభి)కి ప్రజా కవి కాళోజి స్మారక జాతీయ ప్రతిపాపరస్కారం లభించింది.తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో భారత్ కల్చరల్ అకాడమీ తెలుగు టెలివిజన్ రచయితల సంఘం సంయుక్త నిర్వహణలో శనివారం నిర్వహించిన ప్రజా కవి కాళోజి స్మారక జాతీయ స్థాయి కవిత పోటీలు హైదరాబాదులోని రవీంద్ర భారతిలో ఘనంగా జరిగాయి. ఈ కవితా పోటీల్లో తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ చెందిన సుమారు 200 మంది పైగా రచయితలు రచయిత్రులు పాల్గొన్నారు. ఏది చూపించుఅభి ఉప్పుల రచించిన “మరో విషాదం” అనే కవిత రచనకు గుర్తింపుగా ఈ ప్రతిభకు పురస్కారం లభించినట్లు రచయిత తెలిపారు. ఈ సందర్భంగా కాళోజి జాతీయ కవితా పోటీలో పాల్గొని ప్రతిభ పురస్కార అందుకోవడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఇలాంటి పురస్కారాలు యువ రచయితలకు ప్రోత్సాహాన్ని అందిస్తాయని పేర్కొన్నారు.ఈ సందర్భంగా పురస్కార గ్రహీత అభి ఉప్పులను శాలువా మెమొంటో ప్రశంసా పత్రంతో ఘనంగా సత్కరించారు.. ఈ కార్యక్రమంలో భారత్ కల్చరల్ అకాడమీ, తెలుగు టెలివిజన్ రచయితల వ్యవస్థాపక అధ్యక్షులు నాగబాల సురేష్, సిని దర్శకులు ప్రేమ్ రాజ్, రచయితలు మౌనశ్రీ మల్లిక్, వెనిగళ్ళ రాంబాబు,రఘునందన్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి**

**పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించేందుకు కృషి**

**ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పింగిలి శ్రీపాల్ రెడ్డి**







తుంగతుర్తి నవంబర్ 10,(జనం సాక్షి) త్వరలో జరగబోయే నల్లగొండ ఖమ్మం వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి తనను గెలిపిస్తే ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పీఆర్టీయూ టీఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి పింగిలి శ్రీపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం తుంగతుర్తి మండల కేంద్రంలోని పద్మశాలి భవన్ లో జిల్లా సంఘం అధ్యక్షులు తంగెళ్ల జితేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి తీగల నరేష్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఎమ్మెల్సీ సన్నాహక సమావేశంలో జిల్లా నలు మూలాల నుండి విచ్చేసిన పి ఆర్ టి యు టి ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో మొదటి నుండి పి ఆర్ టి యు టి ఎస్ కు అవగాహన ఉందని అన్నారు. నేడు ఉపాధ్యాయులు ప్రభుత్వ ప్రవేశపెట్టిన సిపిఎస్ విధానంతో పాటు 317 జీవోతో అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ విషయాలను పి ఆర్ టి యు టి ఎస్ ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటుందని అన్నారు. సిపిఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించేందుకు రాష్ట్రంలోనే అన్ని ఉపాధ్యాయ సంఘాలను ఏకం చేసి తమ హక్కుల సాధన కోసం తాను ముందుండి పోరాటం చేస్తానన్నారు. పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర శాఖ తనపై నమ్మకం ఉంచి ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించిన పట్ల ఆయన రాష్ట్ర శాఖకు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా నేడు ఉపాధ్యాయులు ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నారని వాటిని పరిష్కరించే బాధ్యత తాను తీసుకొని ముందుకు పోతారని అన్నారు సీపీఎస్ రద్దు, ఉపాధ్యాయులకు సర్వీసు రూల్స్, కేజీవీబీ ఉపాధ్యాయులకు మినిమం టైం స్కేల్. త్రీ వన్ సెవెన్ జీవో రద్దు కోసం పోరాడుతానన్నారు. ఉపాధ్యాయ సమస్యలపై మొదటినుంచి పోరాడేది పి ఆర్ టి యు యూనియన్ అని, గత ప్రభుత్వంలో 30% పిఆర్సి సాధించేందుకు మరియు ఉద్యోగుల పదవీ విరమణ వయసుని 61 సంవత్సరాలు పెంచడం కేవలం పి ఆర్ టి యు చేసిన కృషి మూలంగానే సాధ్యమైందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించి ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతూ ఒత్తిడి పెంచుతుందన్నారు. ఉపాధ్యాయులు సమస్యలతో పాటు ఉమ్మడి సర్వీస్ రూల్స్ సాధించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. అర్హులైన స్కూల్ అసిస్టెంట్లకు ఎంఈఓ. డీఈవో. జూనియర్ లెక్చరర్స్. డేటు లెక్చరర్స్ వంటి పోస్టులకు పదోన్నతి ద్వారా అవకాశాలు కల్పించాలని కోరుతూ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు కృషి చేస్తానన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులకు బకాయి పడిన డిఏలు, వివిధ రకాల పెండింగ్ బిల్లుల పరిష్కార కోసం చిత్తశుద్ధితో పనిచేస్తానన్నారు. ఉపాధ్యాయులందరూ సంఘటితంగా ఏర్పడి ఎమ్మెల్సీ ఎన్నికలలో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఉపాధ్యాయులను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ యాదాద్రి జిల్లాల అధ్యక్షులు డి.వి. ఫణి కుమార్, కుంట్ల అమరేందర్ రెడ్డి నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల జాన్ రెడ్డి ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు సుంకరి భిక్షం గౌడ్, జిల్లా శాఖ మాజీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బొలికొండ కోటయ్య విశాఖ కృపాకర్ రెడ్డి జ్యోతుల చంద్రశేఖర్ పప్పుల వీరబాబు చింతరెడ్డి రామలింగారెడ్డి ధర్మారపు వెంకటయ్య జిల్లా ఎన్నికల ఇన్చార్జిలు కందుకూరి శివశంకర్, సాదే లక్ష్మీనారాయణ తుంగతుర్తి మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాటి సుధీర్ రెడ్డి, పోతరాజు చంద్రశేఖర్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గుజ్జ భాస్కర్ రాష్ట్ర, వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జిల్లా, మండల కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# పుట్టగొడుగులా పుట్టుకొస్తున్న బెల్ట్ షాపులు

- అధిక ధరలకు మద్యం విక్రయాలు
- రెచ్చిపోతున్న మద్యం మాఫియా
- పట్టించుకోని ఎక్సైజ్ శాఖ







**నిడమనూరు (జనంసాక్షి):**
మండలలో ఉన్న 4 వైన్స్ షాప్ లకు గాను గ్రామాలలో 250 పైగా బెల్టు షాపులు,ఒక్క మండల కేంద్రంలో 15 కి పైగా ఉన్నాయి అంటేనే మద్యం విక్రయాలు ఎలా ఉన్నాయో అర్థమవుంతుంది. గ్రామాలు, తండాల్లో బెల్ట్ షాపులు కొనసాగుతూ ప్రజల మద్యం మత్తులో చిత్తవుతున్న నిరోధించాల్సిన సంబందిత శాఖ అధికారులు చోద్యం చూస్తున్నారు.త్రాగేందుకు చుక్క నీరు లేని పల్లెలు ఉన్నాయి కానీ మందు దొరకని పల్లెలు మాత్రం ఒక్కటి లేదు. పల్లేలో బెల్ట్ షాపు దందా జోరుగా సాగుతుంది పల్లెలు మారుమూల గ్రామాలు మత్తులో జోగు తున్నాయి. గ్రామాలు తండాల్లో పుట్టగొడుగుల



బెల్ట్ దుకాణాలు వేలుస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా బెల్ట్ షాపులు ఏర్పాటు చేసి అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నారు. అనేకమంది బెల్ట్ షాపుల్లో మద్యం కొనుగోలు చేసి జేబులు గుల్ల చేసు కుంటున్నారు. అప్పులు చేసి తాగడంతో కుటుంబాలు వీధిపాలవుతున్నాయి.

**వైన్ షాప్స్ సహకారం.. బెల్ట్ షాపు ఇష్టారాజ్యం**
.నిబంధనలను విరుద్ధంగా అధిక రేట్లకు మద్యం విక్రయాలు మండలంలోని వైన్ షాప్ నిర్వాహకులు బెల్ట్ షాపులకు మద్యం విక్రయించేందుకు అధిక ప్రియారిటీ ఇస్తున్నారు. వైన్ షాపు నిర్వాహకులే స్వతగా వాహనాలను ఏర్పాటుచేసి బెల్టు షాపులకు మధ్యాన్ని తరలిస్తున్నారు. కస్టమర్ నేరుగా అమ్మితే ఎమ్మార్పీ వస్తుంది అదే బెల్ట్ షాప్ కి అమ్మితే ఎంఆర్పి మించిన దర వస్తుందన్న ఉద్దేశంతో వైన్ షాప్ నిర్వాహకులు ఈ పనికి పాల్పడుతున్నారు. వైన్ షాప్ లో మామూలు లిక్కర్ ఉంచి బెల్ట్ షాపులో మంచి మందు సప్లై చేస్తున్నారు, వైన్ షాప్ కి వచ్చిన కస్టమర్లకు మాత్రం అడిగిన బ్రాండ్ కాకుండా వేరే బ్రాండ్లు అంట కడుతున్నారు దీంతో షాప్ లోని సిబ్బందితో కష్టమర్లు గొడవ పడ్డ పరిస్థితులు కూడా కనిపిస్తున్నాయి.

**మత్తులో తూగుతున్న యువత..**
మద్యం మత్తులో పడి బంగారు జీవితాన్ని తుక్కు చేసుకోవడం చాలా బాధాకరం ప్రతి చిన్న విషయానికి పార్టీ అని పేరు పెట్టి దానిలో మద్యాన్ని చేర్చి కన్ను మిన్ను కలుపకుండా పూటుగా తాగి వాహనాలు విపరీతంగా నడుపుతూ రోడ్డు ప్రమాదంలో గురవుతున్నారు. పొద్దున్నే లేచి వాకింగ్ కి వెళ్లాల్సిన యువత బెల్ట్ షాపు కి డ్రింకింగ్ వెళ్లడం చాలా బాధాకరం

**పేరుకే కిరాణం కాని అమ్మేది అంత మధ్యమే!**
అనేకమంది పేరుకే కిరాణా దుకాణాలను నిర్వహిస్తూ లోపల మాత్రం మద్యం వ్యాపారం చేస్తున్నారు సొంత ఇళ్లలో కాక ఒక షెడ్డు వేసి మరీ అర్ధరాత్రి వరకు విక్రయిస్తున్నారు, సొంత గా షెడ్డు వేసి వ్యాపారం కొనసాగిస్తున్నారు. అంటే ఎంత అర్జిజిస్తున్నరో అని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి గ్రామంలో బెల్ట్ షాపులు ద్వారా మద్యం ఏరులై పారుతుంది .ఇప్పటికైనా సంబందిత అధికారులు స్పందించి నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.వివరణ కొరకు ఎక్సైజ్ అధికారులను సంప్రదించగా అందుబాటులోకి రాలేదు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మందకృష్ణ మాదిగ

బోనకల్, నవంబర్ 10 (జనం సాక్షి):
బోనకల్ మండల కేంద్రంలో మరీదు కృష్ణయ్య నాగమ్మ దంపతుల కుమారుడు గురు దత్తు ఏలూరు జిల్లా నూజివీడు మండలం సుంకొల్లు గ్రామ వాస్తవ్యులు కొనకాల నాగమల్లేశ్వరరావు - చెన్నకృష్ణమ్మ దంపతుల కనిష్ట పుత్రిక లీనారాయ్ తో ఘనంగా వివాహంజరిపించినారు.. ఈ వివాహ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్ మాదిగ ఎంఎస్పి డివిజన్ నాయకులు కోట హనుమంతరావు సీనియఅర్ నాయకులు తాటికొండ వెంకటరత్నం ఎమ్మార్పీఎస్ బోనకల్ మండల అధ్యక్షులు తోటపల్లి సైదులు ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మరియు ప్రజా గొంతుక న్యూస్ రిపోర్టర్ మంద అశోక్. మాజీ జెడ్పిటిసి టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బానోతు కొండ తేళ్లూరి రమేష్ అంతోటి ముత్తుస్వామి ప్రజా గొంతుక న్యూస్ మధిర ఆర్ సి ఇరుగు పుల్లారావు.మంద గురునాధరావు తదితరులు పాల్గొన్నారు.





## బిసిని అని చెప్పుకునే అర్హత నరేంద్ర మోదీకి లేదు..లింగంగౌడ్

మిర్యాలగూడ, నవంబర్ 10 (జనంసాక్షి)
దొడ్డిదారిన,దొంగ చాటున రాత్రికి రాత్రే ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు తీసుకొచ్చి బీసీల నోట్లో మట్టి కొట్టిన ప్రధాని నరేంద్ర మోదీ నేను బీసీ ప్రధానినీ కాబట్టే ఇతర పార్టీల వారు సహించలేకపోతున్నారనడం చాలా సిగ్గుచేటయినా విషయమని,దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని అయనకు నేను బీసీని అని చెప్పుకునే అర్హత లేదని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో దశాబ్దాలుగా బీసీలకు జనాభా దామాషా ప్రకారం విద్యా,ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్లు పెంచాలని పోరాటాలు చేస్తుంటే పట్టించుకోని నేనూ బీసీ ప్రధానినీ అని చెప్పుకునే మోదీ ఎవరు పోరాటం చేయకున్నా మాకు రిజర్వేషన్లు కావాలని అడగకున్నా అగ్రవర్ణాలకు 10 రిజర్వేషన్లు కట్టబెట్టారని దుయ్యబట్టారు.నరేంద్ర మోదీ పేరుకే బీసీ అని ఆయన చేసే చర్యలన్ని బీసీ వ్యతిరేక చర్యలేనని అన్నారు నిజంగా నరేంద్ర మోదీ గారు మీకు మీ బిజెపి పార్టీకి బీసీల మీద ప్రేమ ఉంటే వెంటనే బీసీలకు జనాభా దామాషా ప్రకారం విద్యా ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్లు పెంచాలని సవాల్ విసిరారు నిజంగా అప్పుడు మీరు బిసి ప్రధాని అంటే నమ్ముతారని అన్నారు.ఉదాహరణకు ఈ మధ్య జరిగిన టీచర్ ఉద్యోగ నియామాకాల్లో నల్గొండ జిల్లాలో 843వ ర్యాంక్ వచ్చిన బీసీకి ఉద్యోగం రాలేదు,కానీ 2050వ ర్యాంకు వచ్చిన ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల వల్ల ఓసీకి ఉద్యోగం వచ్చింది.రాష్ట్రంలోని అన్ని జిల్లాలోనూ ఇదే పరిస్థితి.ఇవి ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ వల్ల బీసీలకు జరిగిన అన్యాయమని అన్నారు.



## మునుగోడు కాంగ్రెస్ పార్టీలో ధిక్కర స్వరం?

వీర విధేయులుగా పనిచేస్తున్న కార్యకర్తలకు మొండి చెయ్యనా? అవునని అంటున్నారు కాంగ్రెస్ కార్యకర్తలు నామినేటెడ్ పోస్టులు కూడా పార్టీ కోసం సర్వం కోల్పోయి కాంగ్రెస్ పార్టీ శ్వాసగా జీవిస్తున్న కష్టకాలంలో పార్టీకి పనిచేసిన కార్యకర్తలను కాదని కొత్త వారికి పదవులు ఇవ్వడం పట్ల కూడా తీవ్ర అసంతృప్తిలో కార్యకర్తల్లో ఉన్నట్టు తెలుస్తుంది,ఎమ్మెల్యే వర్గానికి వారు చెప్పిన వారికి మాత్రమే పదవులు ఇస్తున్నారని, పార్టీకి పనిచేసిన వారిని మొండిచేయి చూయిస్తున్నారని ఎమ్మెల్యే వర్గానికి మాత్రమే ప్రాధాన్యిస్తున్నారని కార్యకర్తల ప్రధాన ఆరోపణ గతంలో పాల్వాయి, చలమల వర్గాల ముద్ర ఉన్న కార్యకర్తలకు పార్టీలో ప్రాధాన్యత ఇవ్వడం లేదని కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, రేపు జరగబోయే స్థానిక ఎన్నికల్లో కూడా కొత్తగా పార్టీలో చేరిన వారికి గతంలో పాల్వాయి. చలమల వర్గాల ముద్ర ఉన్నవారికి సర్పంచ్, ఎంపిటిసి, జడ్పిటిసి, అభ్యర్థులుగా నో ఛాన్స్ అనే వినికిడి వినిపిస్తుంది, ఎమ్మెల్యే వర్గం సర్పంచు అభ్యర్థులను నిర్ణయిస్తే పార్టీలో గందరగోళమే నా,ఇదే నిజమైతే పార్టీలో అంతర్గత పతనానికి బీజాలు పడతాయని పార్టీ వర్గాలు అంటున్న మాట,దీంతో స్థానిక ఎన్నికలపై తీవ్ర ప్రభావం చూపనుంది..

## ఆర్థిక సహాయం అందజేత

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
కొన్ని రోజుల క్రితం అబ్దుల్లాపూర్ మెట్ పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న తుంగతుర్తి మండలం పసునూరుకు చెందిన హరీష్ గుండెపోటుతో మరణించారు.హరీష్ బ్యాచ్ మేట్స్ అయిన 2012 పోలీస్ కానిస్టేబుల్స్ అందరూ కలిసి తమ వంతు ఆర్థిక సహాయంగా హరీష్ కుటుంబానికి ఆదివారం సూర్యాపేటలో 255500 రూపాయలను అందించారు.ఈ కార్యక్రమంలో ఎల్లయ్య, అభిషేక్ ,శ్రీను, అమృత్, జనార్ధన్, సతీష్, అశోక్,బాపనయ్య, నారాయణరెడ్డి, ప్రవీణ్ ,రషీద్ తదితరులు పాల్గొన్నారు.



# చెలరేగుతున్న మట్టి మాఫియా..

## పట్టించుకోని అధికారులు..





దమ్మపేట నవంబర్10 (జనం సాక్షి):
దమ్మపేట మండల కేంద్రంలో మట్టి మాఫియా చెలరేగుతుంది వారు విదిల్చే కాసులకు ప్రభుత్వ అధికారులు కక్కుర్తి పడుతున్నారు అనే ప్రచారం జోరుగా సాగుతుంది.దీంతో మట్టిని అక్రమంగా తరలించే అక్రమార్కులకు బ్రేకులు వేసేవారు కనిపించడం లేదు.దమ్మపేట మండలంలోని పలు గ్రామాల్లో ఎక్కడపడితే అక్కడ ఎక్సకవేటర్ల తో తవ్వి ట్రాక్టర్లు మట్టిని తరలిస్తూ అక్రమార్కులు సొమ్ము చేసుకుంటున్నారు.ఇంత బహిరంగంగా జరుగుతున్నప్పటికీ స్థానిక అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు. అక్రమార్కులకు స్థానిక కాంగ్రెస్ నాయకుల అండదండలు ఉండటంతో ప్రభుత్వ సిబ్బంది కూడా ఇచ్చిన కాడికి పుచ్చుకొని తమకు ఎందుకులే అన్నట్లు ప్రవర్తిస్తున్నారనీ ప్రజలు వాపోతున్నారు.దానికి తోడు ఈ సమయంలో రెవెన్యూ అధికారులకు విషయం తెలిపిన తమకు కులగణన సర్వేలు ఉన్నాయంటూ విషయం దాటవేస్తున్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి తవ్వకాలు జరిపి అక్ర మార్కులు జేబులు నింపుకుంటు న్నారు. రాత్రి పగలు అనే తేడా లేకుండా మట్టిని తరలిస్తున్న అధికారులు నిద్రమత్తు విడటం లేదు దమ్మపేట మండలపల్లి పరిధిలో అక్రమ మట్టి తవ్వకాలు జోరుగా జరుగుతున్నాయి ట్రాక్టర్ మట్టిని 1200 నుంచి రూ 1600 వరకు అమ్ముతున్నారు. అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తుండటంతో ప్రభుత్వ ఆదాయానికి గండిపడుతుంది. అధికారుల వ్యవహార శైలి కారణంగానే వారికి అందే ముడుపుల వల్లనే మట్టి తవ్వకాలు సాగుతున్నా యని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. పేదవాడు ఇంటికి మట్టి తోలించిన,పొలంలో మట్టి పని చేపించిన అధికారులకు గుర్తొచ్చే పర్మిషన్ బడాబాబులు మట్టిని అమ్ముతుంటే ప్రభుత్వ అధికారులు చోద్యం చూస్తుంటారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇకనైనా అధికారులు స్పందించి పేదలకు న్యాయం జరిగేలా చూస్తూ ప్రభుత్వ ఆదాయంకు గండి పడకుండా చేయాలని పలువురు నాయకులు ప్రజలు కోరుతున్నారు. అధికారులు చర్యలు తీసుకుంటారా లేదా అని ప్రజలు వేచి చూస్తున్నారు.

## ఆపదసమయంలో అండగా నిలిచిన రవీనా-కరుణాకర్ రెడ్డి రూ. 5వేలు ఆర్థిక సహాయం





వేములపల్లి,నవంబర్ 10 (జనంసాక్షి):
వేములపల్లిమండలం మొల్కపట్నం గ్రామానికి చెందిన మల్లమల్ల జానయ్య ఇటీవల మండలం లోని రావుల పెంట గ్రామ సమీపంలో జరిగిన ప్రమాదంలో తీవ్రగాయాల ౖకావడంతో మిర్యాలగూడ పట్టణంలోనిఅ పోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న వేములపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి ఆది వారం అపోలో ఆసుపత్రికి వెళ్లి జానయ్యను పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసు కొని చికిత్స నిమిత్తం 5000రూపాయలు నగదు ఆర్థిక సహాయం అందజేశారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ నామిరెడ్డి రవీనా-కరుణాకర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు అండగా ఎర్రజెండా నిలిచింది

- అజేయమైనది కమ్యూనిజం
- సిపిఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు గన్నా చంద్రశేఖర్
- ఘనంగా సీపీఐ ఆవివ దినోత్సవ వేడుకలు
- హుజూర్ నగర్ లో భారీ ర్యాలీ






**హుజూర్ నగర్, నవంబర్ 10 (జనంసాక్షి):**
పేద ప్రజలకు అండగా ఎర్రజెండా నిలిచిందని, అజేయమైనదని కమ్యూనిజమని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం హుజూర్ నగర్ సిపిఐ 100 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా గాంధీపార్కు సెంటర్ నుండి సిపిఐ కార్యాలయం వరకు నిర్వహించిన భారీ ర్యాలీతో సిపిఐ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం పార్టీ కార్యాలయంలో పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో చంద్రశేఖర్ మాట్లాడుతూ పేద ప్రజలకు అండగా ఎర్రజెండా నిలిచిందని, అనేక పోరాటాల ద్వారా బడుగు, బలహీనవర్గాల హక్కుల సాధనకై, పేదప్రజల సమస్యల పరిష్కారానికై వారి వెంట నిలిచిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అన్నారు. సిపిఐ వంద సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులను శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. తెలంగాణ సాయుధ పోరాటంలో సిపిఐ పార్టీ కనబరిచిన తీరు గుర్తు చేశారు. తెలంగాణ సాయుధ పోరాటంలో అనేక మంది పార్టీ నాయకులు పాల్గొని అమరులైనారన్నారు. అమరవీరుల పోరాట స్ఫూర్తితో పార్టీ నాయకులు, కార్యకర్తలు ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. శ్రమ దోపిడికి వ్యతిరేకంగా తన, మన స్వార్థం లేని నూతన సమాజం నిర్మించడమే లక్ష్యంగా వందేళ్ల నాడు భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించిందని పేద ప్రజల సమస్యలే అజెండాగా ముందుకు సాగుతున్నామని భారతదేశంలో జరిగిన అన్ని ప్రజా ఉద్యమాలలో పాల్గొన్న సిపిఐ పార్టీ అని ఆయన సగర్వంగా ప్రకటించారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యూవుల రాములు, జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, కంబాల శ్రీనివాస్, ఎం.వెంకటేశ్వర్లు, ఉత్తేల నారాయణరెడ్డి, దేవరం మల్లీశ్వరీ, ధూళిపాళ ధనుంజనాయుడు, గుండు వెంకటేశ్వర్లు, జడ శ్రీనివాస్, దొంతగాని సత్యనారాయణ, జడ వెంకన్న, సోమగాని కృష్ణ, ఇందిరాల వెంకటేశ్వర్లు, సుందరి పద్మ, జక్కుల రమేష్, ఎల్లావుల రమేష్, మామిడి వెంకయ్య, జక్కుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ బాలికపై అత్యాచారం పాల్పడిన నిందితుడు రిమాండ్



చందంపేట నవంబర్ 10 జనంసాక్షి
చందంపేట మండలంలోని చిత్రియాల గ్రామానికి చెందిన మైనర్ బాలిక పై సొంతం అక్కకు చేసుకున్న బావనే మైనర్ మరదల పై అత్యాచారం చేసిన ఘటనలో అతనిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్లు చందంపేట ఎస్సై సతీష్ కుమార్ ఒక ప్రకటనలు తెలిపారు... బాలిక కనబడడం లేదని తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేయగా తిరుపతి అనే వ్యక్తి నేరానికి పాల్పడినట్లు నిర్ధారించి కేసు నమోదు చేసి రిమాండ్ తరలిస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## కుటుంబ సర్వేను పరిశీలించిన అదనపు కలెక్టర్



నేరేడుచర్ల,నవంబర్10 (జనంసాక్షి) :
నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలోని 09 వార్డులో ఆదివారం నిర్వహిస్తున్న సోషల్ ఎకనామికల్ సర్వే వివరాలను జిల్లా అదనపు కలెక్టర్ పర్స రాంబాబు పరిశీలించి అధికారులకు తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎ.అశోక్ రెడ్డి,తహసీల్దార్ సైదులు,ఎన్యూమరేటర్స్, సూపర్వైజర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఖానాపురం గ్రామంలో ఇంటింటికి కులగణన చేస్తున్న అంగన్వాడీలు



కోదాడ,జనంసాక్షి:
అనంతగిరి మండల పరిధిలో ఖానాపురం గ్రామంలో ఇంటింటికి కుల గణన సర్వే సేకరణలో అంగన్వాడీలు ఉదయం 7 గంటల కానించే ఇంటింటికి తిరిగి వివరాలు సేకరిస్తున్నారు వివరాలు సేకరించడంలో కూడా చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారు గ్రామంలో లేని వారి వివరాలు కూడా ఫోన్ చేసి వారిని గ్రామానికి రావలసిందిగా కోరుతున్నారు ఎక్కడెక్కడో బతుకు తెరువు కోసం పట్టణాలకు వెళ్లిన ప్రజలు ఈ కుల గణన సర్వే కోసం పల్లెలకు వస్తున్నారు కొన్ని గ్రామాలలో పట్టణాల నుంచి వచ్చే వారితో సందడిగా గ్రామాలు కనిపిస్తున్నాయి కుల గణన సర్వే చేసే అధికారులు కూడా వినయంగా మాట్లాడుతూ వివరాలు సేకరిస్తున్నారు గ్రామాలలో ప్రతి ఒక్క కుటుంబం కుల గణన సర్వేకు సహకరించాలని అధికారులు ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు

# విశ్వబ్రాహ్మణ కుటుంబ ఆత్మీయ సమ్మేళనం విజయవంతం

**◆ఉచిత పరిచయ వేదికలో విశేష ఆదరణ..**

**◆గుడి కి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చిన పాయం**








**మణుగూరు, నవంబర్ 10 (జనంసాక్షి):** మణుగూరు మండలం హనుమాన్ టెంపుల్, బ్రహ్మం గారి గుడి లో ఏర్పాటు చేసిన విశ్వబ్రాహ్మణ కుటుంబ ఆత్మీయ సమ్మేళనం వన భోజనం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎంఎల్ఏ పాయం వెంకటేశ్వర్లు హాజరయ్యారు. అనంతరం బ్రహ్మంగారి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విశ్వ బ్రాహ్మణ కుటుంబంలో ఎంతో మంది రాజకీయ నాయకులు మేధావులు ఉన్నారు.తెలంగాణ దశ దిశ నిర్దేశించిన ప్రొఫెసర్ జయశంకర్ సార్ మలి దశ ఉద్యమంలో ప్రాణాలు త్యాగం చేసిన శ్రీకాంత్ చారి,నూతన సేక్రటియేట్ రూపకల్పన చేసిన శ్రీకాంత్ చారి ఇలా ఎంతోమంది తెలంగాణ కోసం పనిచేసారు. గతంలో బ్రహ్మం గారి గుడికి సంబంధించి నీటి సమస్య నా దృష్టికి తేగా వెంటనే స్పందించి గుడికి బోర్ వేయించానని అన్నారు.ప్రధాన రహదారి పక్కన ఈ స్థలం దొరకడం చాలా అదృష్టం అని రానున్న రోజుల్లో ఆర్ అండ్ బి రోడ్డు కాస్త నేషనల్ హైవే గా మారుతుందని దిన దినాభివృద్ధి చెందుతుందని అన్నారు గుడి నిర్మాణం కోసం పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. జయశంకర్ విగ్రహం మణుగూరు పూల సెంటర్ లో స్థాపించేందుకు కృషి చేస్తానని అదేవిధంగా ప్రభుత్వం చేపట్టిన అనేక సంక్షేమ పథకాలు విశ్వబ్రాహ్మణ కుటుంబాలలో కూడా అనేక నిరుపేద కుటుంబాలు ఉన్నాయని వారందరికీ కూడా సంక్షేమ పథకాలు వర్తించే విధంగా కృషి చేస్తానని తెలిపారు. బొల్లోజు అయోధ్యా చారి మాట్లాడుతూ...మనం అందరం కలిసి ఈ పవిత్ర దేవాలయ నిర్మాణంలో భాగస్వాముల వ్వాలి. ఇది కేవలం భవనం మాత్రమే కాదు, మన ఆధ్యాత్మిక జీవనానికి కేంద్రబిందువుగా ఉంటుంది. సంఘం బలోపేతం అవసరం సమాజం బలపడాలంటే మనం అందరం కలిసికట్టుగా ముందుకు రావాలి. మన ఆలోచనలను, మన శక్తిని, మన సమయాన్ని ఈ పనికి అంకితం చేద్దాం. ఒకటిగా ఉండటం వల్లే సంఘం బలపడుతుంది. దీంతో ఆలయ నిర్మాణం జరుగుతుంది. "ఇది మన అందరి ప్రాజెక్ట్, ఇది మన బాధ్యత. అందరూ తమ శక్తికి తగిన విధంగా సహాయం చేయాలి. ధన, కనక వస్తు,సేవా, భక్తి పూర్వక సహకారం ఎలా అయినా సరే, మీరు చేయగలిగినంత సహాయం చేయండి. మనది ఒకే కుటుంబం లాంటిది. మన దేవాలయం కోసం మనం చేయగలిగినంత సహాయం చేస్తే, మన లక్ష్యాన్ని చేరుకోవచ్చు. అన్నారు.పి వి చారి మాట్లాడుతూ...ఈ దేవాలయం కేవలం ఆధ్యాత్మికతకే కాదు భవిష్యత్తు తరాలకు ఆధ్యాత్మిక మార్గదర్శకత్వాన్ని అందిస్తుంది. పిల్లలు, పెద్దలు అందరూ ఒకే చోట కలిసే వేదికగా మారుతుంది.మీ అందరి సహకారానికి ముందస్తుగా కృతజ్ఞతలు. మనం కలసి కృషి చేస్తే ఏ లక్ష్యాన్నైనా చేరుకోవచ్చు. దేవుడు మనందరినీ ఆశీర్వదించాలని కోరుకుంటూ.. ధన్యవాదాలు. గుడి అన్ని విధాల సహాయ సహకారాలను అందిస్తానని తెలిపారు. ఉచిత వివాహ పరిచయ వేదికలో సుమారు 30 వధువు,వరుడు దరఖాస్తులు వచ్చాయి. మంచి స్పందన వచ్చింది. అనంతరం ఆట పాటలతో చేశారు.
ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్య చారి, పోలోజు వీరా చారి, బస్వోజు శ్రీనివాసా చారి, లాలుకోట రమాదేవి, రాగ శోభన్ బాబు, ఆకారపు మల్లికార్జున చారి, అడ్లూరి రవీంద్రా చారి, విశ్వబ్రాహ్మణ కుల పెద్దలు, మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినాకి నవీన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పెంచికల్ దిన్నె చెరువుకు ఉచిత చేప పిల్లల పంపిణీ..

నేరేడుచర్ల,నవంబరు 10 (జనంసాక్షి) : మండలంలోని పెంచికల్ దిన్నె ఊర చెరువుకు ప్రభుత్వం ఉచిత చేప పిల్లలను ఆదివారం పంపిణీ చేసినట్లు మత్స్య సహకార సంఘం కన్వీనర్ ఇంజమూరి వెంకటయ్య తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో చెరువును కాంట్రాక్టర్ కు ఇచ్చి మత్స్య సహకార సంఘం సభ్యులు నష్టపోయారని అన్నారు. ప్రస్తుతం మత్స్య సహకార సంఘం ఆధ్వర్యంలో చెరువులో చేప పిల్లలను పోసి పెంచుతున్నామని తెలిపారు. చెరువు విస్తీర్ణానికి తగ్గట్టుగా ఉచిత చేప పిల్లలను పంపిణీ చేయలేదని, మరికొన్ని చేప పిల్లలను పంపిణీ చేయాలని అధికారులను కోరారు.నాణ్యమైన చేప పిల్లలను పంపిణీ చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొణతం చిన వెంకట రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో సొసైటీ సభ్యులు నాగయ్య, లచ్చయ్య,మట్టయ్య, వెంకటకృష్ణ,రాంబాబు, శ్రీను, శ్రవణ్,వెంకన్న, సైదులు, నరేష్,మధు,రాహుల్ యడవెల్లి నరేష్,శ్రీరాములు, హుస్సేన్, సోమయ్య, చంద్రయ్య,శ్రీను, జాన్, వగ్గు సైదులు,యడవెల్లి సైదులు వెంకట రమణ,సురేష్, రాచూరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మనస్థాపంతో ఉరివేసుకుని వ్యక్తి ఆత్మహత్య



టేకులపల్లి, నవంబర్ 10 (జనం సాక్షి): భార్య మరొక వ్యక్తితో వివాహేతర సంబంధం పెట్టుకోవడంతో మనస్థాపానికి గురై భర్త ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆదివారం కోయగూడెంలో జరిగింది. టేకులపల్లి ఎస్సై పి సురేష్ కథనం ప్రకారం... టేకులపల్లి మండలంలోని కోయగూడెం గ్రామానికి చెందిన పూనెం అశోక్(38) కోయగూడెం నుండి ఓసి కి వెళ్లే దారిలో చీమల కాంతయ్య అనే రైతు చేలో గల చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడడంతో స్థానికులు గమనించి కుటుంబ సభ్యులకు, పోలీసులకు సమాచారం అందించారు. ఎస్సై హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. పోస్టుమార్టం కోసం ఇల్లందు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతుని తల్లి పూనెం లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.



## మానవత్వం చాటుకున్న బాల్య మిత్రులు

కొండమల్లేపల్లి, నవంబర్ 10 ( జనంసాక్షి ) : చిన్న వయసులోనే తల్లిదండ్రులను కోల్పోయి పుట్టెడు బాధలో ఉన్న చిన్నారులను ఆదుకునేందుకు బాల్య మిత్రులు ఆర్థిక సహాయం అందజేశారు.వివరాల్లోకి వెళ్తే మండల కేంద్రంలోని గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన పంగ శ్రీనివాస్ యాదవ్ ఇటీవల గుండెపోటు అకస్మాత్తుగా మృతి చెందాడు.అతని భార్య గతంలో మృతి చెందింది. తల్లిదండ్రులు ఇద్దరు కోల్పోవడంతో వారి ఇద్దరి పిల్లలు అనాధలుగా మారారు.బాధలో ఉన్నప్పుడు మేమున్నామంటూ ముందుకు వచ్చేవారే అసలైన స్నేహితులు అంటారు పెద్దలు.అదే క్రమంలో మృతి చెందిన పంగ శ్రీనివాస్ అనే యువకుడు ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు.విషయం తెలుసుకున్న అతనితో పాటు 2003లో పదో తరగతి కలిసి చదువుకున్న స్నేహితులు ఆదివారం గుమ్మడవెల్లి గ్రామానికి వెళ్లి మృతుని కుటుంబ సభ్యులకు రూ.75 వేలు నగదు అందజేసి మానవత్వం చాటుకున్నారు. బాల్య మిత్రుని కుటుంబానికి వారు చేసిన సహాయానికి పలువురు ప్రశంసించారు.నగదు అందజేసిన వారిలో శ్రీక్రాంతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ గుంటోజు ఆంజనేయులు, పంగ యాదయ్య యాదవ్, యండి.ఆరిఫ్, మధు, శివ, హిమాకర్, యుగేందర్ రెడ్డి, అంజి తదితరులున్నారు.

## సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులుగా కందుల హనుమంతు



రామన్నపేట, నవంబర్ 10 (జనంసాక్షి): భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఎం 8వ మండల మహాసభ శుక్రవారం మండల కేంద్రంలో జరిగిన మహాసభల్లో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులుగా కందుల హనుమంతుని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కందుల హనుమంతు మాట్లాడుతూ అమరుల ఆశయాల స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్మిస్తామని ఆయన పేర్కొన్నారు. ధర్మారెడ్డిపల్లి కాలువ కు ఫీడర్ ఛానల్ ఏర్పాటు చేయాలని, కొమ్మాయిగూడెం పెద్ద చెరువు, రామన్నపేట వెంకట్రామయ్య చెరువు కు ఫీడర్ ఛానల్ ఏర్పాటుచేసి చెరువు, కుంటలను నింపాలని కోరారు. రైతులను, మత్స్య కార్మికులకు జీవనాధారమైన చెరువులను నింప కుండా కింది మండలాలకు నీళ్లను తరలించడం సరికాదన్నారు. ప్రభుత్వ యంత్రాంగం ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఫీడర్ ఛానల్ ని ఏర్పాటు చేసి ఈ ప్రాంతానికి సాగునీరు అందించాలని కోరారు. అదే విధంగా అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ నిర్మిస్తామని తలపెట్టిన వైఖరిని వెనక్కి తీసుకోవాలని గత నెల 23 న జరిగిన ప్రజా అభిప్రాయ సేకరణ పదివేల మందికి పైగా వ్యతిరేకించిన తీరును దృష్టిలో పెట్టుకొని పొల్యూషన్ డిపార్ట్మెంట్ పరంగా ప్రభుత్వ పరంగా ఎలాంటి అనుమతులు ఇవ్వకూడదని,ప్రభుత్వపరంగా అంబుజా సిమెంటు ఫ్యాక్టరీ వద్దంటూ పత్రిక ప్రకటన వచ్చేంతవరకు ఉద్యమిస్తామని కోరారు. నా ఎన్నికకు సహకరించిన జిల్లా నాయకత్వానికి మండల నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## యూనిటీ ఫార్మసీలో వర్క్ షాప్

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో నవంబర్ 10 (జనం సాక్షి) : భువనగిరి పట్టణ పరిధిలోని రాయగిరిలోని యూనిటీ ఫార్మసీ కళాశాలలో క్లీన్ ఆక్సి సొల్యూషన్స్ అఫిలియేటెడ్ టు ఇండియన్ ఫార్మసిటికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెండు రోజుల వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ ప్రభాకర్ రెడ్డి క్లినికల్ రీసెర్చ్, ఫార్మకో విజిలెన్స్ లో పేషెంట్ సేఫ్టీ గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ గోవర్ధన్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అంపాటి శ్రీనివాస్, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం ఎస్ సరిత, రాజీవ్, ఇస్మాయిల్, అనిత, ప్రియాంక, అహ్మద్, అమర్నాథ్, నాగరాజు, సాహితీ రెడ్డి, పారిజాత, అమూల్య, దివ్య, బాలరాజు, మహేష్, శ్వేత ఏవో సునీత, బోధనేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# పొలాల వద్ద రైతులు అప్రమత్తంగా ఉండాలి..

## -ఏదులాపురం సెక్షన్ ఏఈ జిల్లా ప్రభాకర్ రావు

## -గుర్రాలపాడు లో విద్యుత్ శాఖ పొలం బాట



ఖమ్మం రూరల్, నవంబర్ 10 :( జనం సాక్షి)
విద్యుత్ ప్రమాదాలు సంభవించకుండా రైతులు పొలాల వద్ద అప్రమత్తంగా ఉండాలని ఏదులాపురం సెక్షన్ ఏఈ జిల్లా ప్రభాకర్ రావు అన్నారు. ఆదివారం ఖమ్మం రూరల్ మండలంలోని గుర్రాలపాడు గ్రామంలో "విద్యుత్ శాఖ" పొలం బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మోటార్ల వద్ద విద్యుత్ సరఫరా వైర్లు ఎలా ఉన్నాయి, ఏమైనా ప్రమాదకర పరిస్థితులు ఉన్నాయని క్షుణ్ణంగా పరిశీలన చేసుకొని ఆన్ చేసుకోవాలన్నారు. అలాగే విద్యు త్ నియంత్రికలు, ట్రాన్స్ఫార్మర్లను ఎప్పటికప్పుడు తనిఖీ చేసుకోవాలని సూచించారు. ఏమైనా ప్రమాదకర పరిస్థితులు తారాసపడితే తక్షణమే విద్యుత్ అధికారులు, సిబ్బంది దృష్టికి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. మోటార్లకు కెపాసిటర్లు వినియోగించడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు . అనంతరం రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఫోర్ మెన్ కోటేశ్వరరావు , అసిస్టెంట్ లైన్మెన్ యూసఫ్, లైన్ ఇన్స్పెక్టర్ జాకీర్ షరీఫ్, హనుమాన్ డిస్ట్రిబ్యూషన్ కార్మికుడు ఏసు, రైతులు పాల్గొన్నారు.

# టాలెంట్ టెస్టులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

## సదిశ ఫౌండేషన్ సేవలు అభినందనీయం





సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
విద్యార్థులు టాలెంట్ టెస్టులను సద్వినియోగం చేసుకొని చదువులో ఉన్నత శిఖరాలు సాధించాలని సదిశ ఫౌండేషన్ డైరెక్టర్, తెలంగాణ గణిత ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి దామల్ల కోటేశ్వరరావు ,సూర్యాపేట జిల్లా సెక్టోరియల్ ఆఫీసర్ కందిబండ శ్రవణ్ కుమార్ అన్నారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సదిశ గణిత ప్రతిభ పోటీ పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సదిశ ఫౌండేషన్ ద్వారా విద్యార్థుల్లో ఉన్న టాలెంట్ ను వెలికితీయుటకు ఈ టాలెంట్ టెస్ట్ లు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఈ టాలెంట్ టెస్ట్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సదిశ ఫౌండేషన్ సొంత ఖర్చులతో విద్యార్థులకు శిక్షణ ఇప్పించి ఐఐటి కోర్సులకు శిక్షణ ఇవ్వడం అభినందనీయమన్నారు.ఈ ప్రతిభ పోటీ పరీక్షలో సుమారు 675 మంది హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో జిల్లా సెక్టోరియల్ అధికారి దేవరశెట్టి జనార్ధన్, డిసిబి సెక్రెటరీ తుంగతుర్తి కళారాణి, సూర్యాపేట మండల విద్యాధికారి శ్రీనివాస గౌడ్,శ్లోక అకాడమీ చైర్మన్ మారం వెంకట్ రెడ్డి , తెలంగాణ గణిత ఫోరం జిల్లా అధ్యక్షులు ఎం.అశోక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండా వెంకటేశ్వర్లు, ట్రెజరర్ మంచాల శ్యామ్, గణిత ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# స్థాయిని మించి విమర్శించడం సరికాదు..



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో నవంబర్ 10 (జనం సాక్షి):
స్థాయిని మించి విమర్శ చేయడం సరికాదని బిఆర్ఎస్ నాయకులు కల్లు తాగినకోతి మాదిరిగా మాట్లాడిన తీరును కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్ తీవ్రంగా ఖండించారు. ఆదివారం స్థానిక రహదారి బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులు స్థాయిని మించి సిఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి లను విమర్శించడం సరికాదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మూసీ నది పునర్జీవ సుందరీకరణ చేస్తాను అని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టకపోయినా రంగారెడ్డి హైదరాబాద్ నల్గొండ జిల్లాల ప్రజలు పడుతున్న ఇబ్బందులు తొలగించాలని సదుద్దేశంతో జన్మదినం సందర్భంగా అంగుహార్భాటాలకు పోకుండా వలిగొండ మండలం, సంగెం వద్ద ప్రజల సమక్షంలో ప్రత్యక్షంగా మూసీ నదిని పరిశీలిస్తూ ప్రజలు పడుతున్న ఇబ్బందులు తెలుసుకుంటూ ప్రజలనుద్దేశించి మాట్లాడిన మాటలను బిఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోలేక పోతున్నారని అన్నారు. మూసిని ప్రక్షాళన చేసి ప్రజలకు మేలు చేయాలని సంకల్పంతో పాదయాత్ర చేస్తే బిఆర్ఎస్ నాయకులు ఓర్వలేక మాట్లాడుతున్నారని అన్నారు. భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజాపాలనలో సీఎం రేవంత్ రెడ్డి అందర్నీ కలుస్తూ సమస్యల పరిష్కారం కోసం చేస్తున్నారని కెసిఆర్ లా దొరల పాలన చేయడం లేదన్నారు. మంత్రి వెంకట్ రెడ్డి గురించి మాట్లాడడం మీ స్థాయి కాదన్నారు. ఎయిమ్స్ ఏర్పాటుకు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వేల కోట్లు మంజూరు చేయించిన విషయం మీకు తెలియదా అని ప్రశ్నించారు. టిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం దళితుల భూమిలో నిర్మించుకున్నారని దానికి సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. భువనగిరి ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కోసం 500 కోట్ల నిధులు మంజూరు చేయించిన విషయం తెలిపారు. మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఎన్నికల సమయంలో కుల సంఘాలకు భవనాలు కట్టిస్తా అని చెప్పి వారిని అప్పులపాలు చేశారని ఆరోపించారు. పట్టణంలో మురికి కాలువలలో పైపులు వేసి డ్రైనేజీ వ్యవస్థను అస్తవ్యస్తత చేసి ప్రజలు ఇబ్బంది పాలు చేశారని అన్నారు. నయీంపై అసెంబ్లీలో మాట్లాడింది రాజగోపాల్ రెడ్డి అనే విషయాన్ని గుర్తు చేశారు. కాంట్రాక్టర్లను అప్పుల పాలు చేస్తే ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ని కలిసి తమ గోడు వినిపించగా మంత్రులతో మాట్లాడి నాలుగు కోట్ల యాభై లక్షల నిధులు మంజూరు చేయించి పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. ఇకనైనా టిఆర్ఎస్ నాయకులు స్థాయిని మించి మాట్లాడడం మానుకోవాలని హెచ్చరించారు. ఈ సమావేశంలో పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, నాయకులు ఈరపాక నరసింహ, పడిగెల ప్రదీప్, గుర్రాల శ్రీనివాస్, కొల్లూరి రాజు, డి రాములు, ఆదినారాయణ, బాలరాజ్, బర్రె నరేష్, కలియా నాగరాజు, మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు కాలియా స్వాతి, మజార్ పాల్గొన్నారు.



# వైభవంగా బ్రహ్మ కుమారీస్ ధ్యాన కేంద్రం ప్రారంభం

భద్రాచలం నవంబర్ 10 (జనం సాక్షి):
పట్టణంలోని సీతారామ నగర్ లో నూతనంగా నిర్మించిన ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరియ విశ్వవిద్యాలయం ధ్యాన కేంద్రాన్ని ఆదివారం భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ వెంకట్రావు, ఐటిడిఎ పిఓ బి రాహుల్, జాయింట్ చీఫ్ ఆఫ్ బ్రహ్మకుమారి సంతోష్ దీదీ కొబ్బరికాయ కొట్టి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేని, ఐటిడిఎ పిఓను, దేవస్థానం ఈవోను వారు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు తాళ్లూరి పంచాక్షరయ్య, దేవస్థానం ఈవో ఎల్ రమాదేవి, ఆలీం ఖాన్, పాండే, భీమవరపు వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంత్యక్రియలు నిర్వహించి మానవత్వం చాటుకున్న పట్టణ ప్రజలు



కొండమల్లేపల్లి, నవంబర్ 10 ( జనంసాక్షి ) : దేవరకొండ మండలం తెలుగుపల్లి గ్రామానికి చెందిన తిప్పర్తి కౌసల్య (80) అనే వృద్ధురాలు సుమారు 30 ఏళ్ల క్రితం భర్త చనిపోవడంతో కొండమల్లేపల్లి పట్టణానికి వచ్చి నివాసం ఉంటుంది.ఆమెకు సంతానం లేకపోవడంతో ఒక్కతే స్థానిక వినాయక నగర్ లో నివాసముంటూ నిత్యం దైవకార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనేది.ఈ క్రమంలో ఆమె శనివారం అనారోగ్యంతో మృతి చెందింది.అంత్యక్రియల చేయటానికి తనవారంటూ ఎవరూ రాకపోవడంతో కాలనీవాసులతో పాటు శ్రీమన్నారాయణ భక్తులు దగ్గరుండి శనివారం రాత్రి అంత్యక్రియలు నిర్వహించారు.

# ఇంటింటి సర్వే లో ఖచ్చితమైన సమాచారం నమోదు చేయాలి

## చింతకాని తాసిల్దార్ అనంతరాజు

చింతకాని , నవంబర్ 10(జనం సాక్షి)
చింతకాని తహసీల్దార్ కూరపాటి అనంతరాజ్ సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేను నాగులవంచ,రైల్వే కాలనీ, పాతర్లపడు గ్రామాల్లో తనిఖీలు చేసారు.ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ సమగ్ర ఇంటి సర్వేలో మండల ప్రజలు ఎటువంటి అపోహలకు గురి కావద్దని సూచించారు ప్రతి ప్రతి కుటుంబం యొక్క ఖచ్చితమైన సమాచారాన్ని నమోదు చేయలని అన్నారు... సర్వే లో ప్రజల నుంచి వచ్చే సందేహం ఎప్పటికప్పుడు నివృత్తి చేయాలని ,ఏదైనా సమస్య ఉంటే వెంటనే తెలియజేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఆర్ఐ రఘు , సర్వే సిబ్బంది కృష్ణారావు, జాని పాల్గొన్నారు..



# విలేకరిపై చర్యలు తీసుకోవాలని దళిత సంఘాల డిమాండ్

## పత్రికను అడ్డం పెట్టుకుని దళితులపై దౌర్జన్యాలు, పిడిఎస్ బియ్యం దందాలకు పాల్పడుతున్నాడని ఆరోపణ

తిరుమలగిరి (సాగర్) నవంబర్ 10, (జనంసాక్షి) :
పత్రికను అడ్డం పెట్టుకొని దళితులపై దౌర్జన్యాలు చేస్తూ, అక్రమ దందాలకు పాల్పడుతున్న ఓ ప్రముఖ పత్రికలో విలేకరుగా పనిచేస్తున్న పెద్ద బోయిన అశోక్ ని పత్రిక యాజమాన్యం వెంటనే పత్రిక నుంచి తొలగించాలని దళిత సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ మేరకు ఆదివారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ టీఎంఎస్, బీఎస్పీ ల దళిత సంఘాలకు చెందిన నాయకులు ప్రకటన విడుదల చేశారు.

ప్రజల పక్షాన అండగా ఉండవలసిన పత్రికను అడ్డం పెట్టుకుని, తన వ్యక్తిగత స్వార్థం కోసం అక్రమ దందాలకు ఉపయోగించుకుంటూ, దళితుల భూములను తన కుటుంబ సభ్యుల ద్వారా అక్రమ కబ్జా చేయించి, బాధితుల దగ్గర డబ్బులు డిమాండ్ చేసి, ప్రభుత్వ అధికారులను తప్పుదోవ పట్టించి బాధితులను బెదిరింపులకు గురిచేసి, ఎల్లాపురం గ్రామ శివారు సర్వేనెంబర్ 177,241,246,భూమిని మార్కెట్ ధర కంటే తక్కువకు కొనడం జరిగిందన్నారు. మండలంలో వివిధ గ్రామాల నుండి పిడిఎస్ బియ్యం అక్రమ దందా గుట్టు రట్టు చేయాల్సిన విలేకరి, వ్యాపారుల దగ్గర దినపత్రిక పేరు చెప్పి లక్షల రూపాయలు దండుకోవడం, కొంపెల్లి గ్రామంలో పిడియస్ బియ్యంతో లారీ, బోలోరో, టాటా ఏసీ ద్వారా ఇతర రాష్ట్రాల కు తరలిస్తున్న దళారుల దగ్గర 50000 రూపాయలను డిమాండ్ చేసి తీసుకున్నట్లు ఆరోపించారు. మండలంలోని నిరక్షరాస్యులైన ఒక బాధితురాలు హైదరాబాదులోని మెడిసిస్ హాస్పిటల్ లో చికిత్స చేయించుకున్న ఆమెను అశోక్ తన బంధువు అయిన బిక్షం తో కలిసి సీఎం రిలీఫ్ ఫండ్ ఇప్పిస్తామని చెప్పి, అదే హాస్పిటల్లో వేరే వాళ్ల పేరు మీద బిల్లు తెచ్చి ఆ సొమ్మును బాధితురాలికి అందించకుండా స్వాహా చేశారన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన గొర్రెల పథకం పంపిణీలో



లబ్ధిదారులకు వచ్చిన గొర్రెలను లబ్ధిదారులకు అందకుండా, అధికారులను మభ్యపెట్టి అక్కడే అమ్ముకుని లక్షల్లో దండుకున్నారు. ప్రజా గొంతుకగా ఉండవలసిన పత్రికను అడ్డం పెట్టుకొని అక్రమ దందాలకు పాల్పడుతున్న పెద్దబోయిన అశోకుని వెంటనే రిపోర్టర్ బాధ్యతలు నుండి తొలగించాలని దళిత సంఘాల ఆధ్వర్యంలో డిమాండ్ చేస్తున్నామని, ఇట్టి విషయంపై స్థానిక పోలీసులు సుమోటోగా కేసు తీసుకొని విచారణ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ కోఆర్డినేటర్ గార్లపాటి ప్రసాద్ మాదిగ,టీఎంఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు కత్తుల రవన్న మాదిగ, బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షుడు తక్కెలపల్లి శీను, ఎమ్మార్పీఎస్ పెద్దవూర మండల బాధ్యులు దూరపల్లి కోటేష్ మాదిగ, దళిత నాయకులు యేసు రాజు మాదిగ, పెరిక సురేష్ మాదిగ, గోపి, నరేష్, కోటయ్య, శ్రీనివాస్, సాయికుమార్, చందు, ఏసురత్నం, నాగరాజు,శివ తదితరులు పాల్గొన్నారు

# నేడు జరిగే గిరిజన దర్బార్ కు అధికారులు సకాలంలో హాజరు కావాలి

## ఐ.టి.డి.ఏ.పి.ఓ బి.రాహుల్



భద్రాచలం, నవంబర్ 10 (జనం సాక్షి):
భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో సోమవారం నిర్వహించనున్న గిరిజన దర్బార్ కార్యక్రమానికి అన్ని శాఖల యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదివారం తెలిపారు. మారుమూల ప్రాంతాల నుండి గిరిజనులు వారి వారి సమస్యల పరిష్కారం కోసం ఆర్జీలు సమర్పిస్తారని, సంబంధిత యూనిట్ అధికారులు ఉదయం 10.30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో సిద్ధంగా ఉండాలని పీఓ పేర్కొన్నారు.



# తెల్దారు పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఎన్నిక..

ఖమ్మం రూరల్, నవంబర్ 10:( జనం సాక్షి)
మండలంలోని తెల్దారు పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ కమిటీ ఎన్నిక గ్రామానికి చెందిన జిల్లా కాంగ్రెస్ నాయకుడు తమ్మినేని నవీన్ ఆధ్వర్యంలో ఆదివారం ఎన్నుకున్నారు.తెల్దారు పల్లి గ్రామంలో 60 ఏళ్ల తర్వాత తొలిసారిగా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఎన్నుకోవడం చర్చ నియాంశంగా మారింది. తమ్మినేని కృష్ణయ్య సిపిఎం కు వ్యతిరేకంగా బయటకు వచ్చి ఎంపిటిసి బరిలో నిలబడి కృష్ణయ్య భార్యను గెలిపించుకున్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో తమ్మినేని కృష్ణయ్య తనయుడు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా తమ్మినేని నవీన్ మాట్లాడుతూ గ్రామంలో అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడిగా గజ్జి వీరబాబు, ఉపాధ్యక్షులుగా బోడపట్ల రమేష్, కార్యదర్శి చావా సతీష్, సహాయ కార్యదర్శి చాట్ల రవి ఏకగ్రీవంగా ఎన్నుకున్నామనిగ్రామానికి చెందిన నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు నెల్లూరు వినోద్ గ్రామ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వేముల గోపాల్ మృతి ఏఐటియుసి కి తీరని లోటు

## -ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు జడ శ్రీనివాస్



హుజూర్ నగర్, నవంబర్ 10 (జనం సాక్షి):
వేముల గోపాల్ మృతి ఏఐటియుసి కి తీరని లోటు అని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు జడ శ్రీనివాస్ అన్నారు. అమరజీవి వేముల గోపాల్ మృతదేహం పై ఏఐటీయూసీ వస్త్రాన్ని కప్పి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాసు మాట్లాడుతూ అమరజీవి వేముల గోపాల్ అనేక సంవత్సరాలు లోకల్ హమాలీ నాయకుడిగా సేవ చేశారని, కార్మికుల ఐక్యత కోసం, పాటుపడేవారని వారన్నారు. కార్మికుల హక్కుల కోసం హుజూర్నగర్ పట్టణంలో జరిగిన అనేక పోరాటాల్లో వారి పాత్ర చాలా గొప్పదని వారి లేని లోటు ఏఐటీయూసీకి తీరని లోటని వారు అన్నారు. వారి ఆశయ సాధన కొరకు భవిష్యత్తులో మరిన్ని కార్మిక పోరాటాలు చేయాలని జల శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు కంబాల శ్రీనివాస్, సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ ప్రాంతీయ నాయకులు ఇద్దరాల వెంకటేశ్వర్లు, చింతకుంట్ల విజయ, కాంగ్రెస్ నాయకులు చిట్యాల అమర్నాథ్ రెడ్డి, వేముల వెంకన్న, రాజు,, చిన్న వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# కలుషితమైన రాజకీయ పార్టీలు రాజ్య మేలుతున్నాయి..

## -సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి

హుజూర్ నగర్, నవంబర్ 10 (జనంసాక్షి):
దేశంలో కలుషితమైన రాజకీయ పార్టీలు తమ స్వార్ధపు ప్రయోజకులకు, ప్రజలకు అనేక మోసపూరిత వాగ్దానాలు ఇచ్చి, అధికారంలోకి వస్తున్నారని సిపిఎం రాష్ట్ర కార్య కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. ఆదివారం సిపిఎం పార్టీ పట్టణ 19వ మహాసభలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కేంద్ర పాలకులు విష సంస్కృతి, మత విద్వేషాలను రెచ్చగొట్టి బడా కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతుందన్నారు. ప్రజా ఉద్యమాలను తీసుకొని నిత్యం ప్రజా వ్యతిరేక పోరాట నిర్వహించాలన్నారు. శాఖ, పట్టణ, మండల మహాసభలు పూర్తి కావచ్చునని, ఈనెల 29న సూర్యాపేటలో పార్టీ జిల్లా మహాసభల సందర్భంగా బహిరంగ సభను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ సభకు వేలాదిగా కదిలి రావాలని పిలుపునిచ్చారు. ఈ సభలో పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్ రెడ్డి, పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు. నాగారపు పాండు, పారేపల్లి శేఖర్ రావు, జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకట్ రెడ్డి , కందగట్ల అనంత ప్రకాష్ ,దుగ్గి బ్రహ్మం, భూక్య పాండు నాయక్, పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు రేపాకుల మురళి, శీలం శ్రీను, తుమ్మ కోమ్మ యోన, నర్సింగ్ లింగమ్మ, చిన్నం వీరమల్లు , జక్కుల వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి లు పోసనబోయిన హుస్సేన్, మాలత్ బాలు నాయక్, కందుల సుందర్ మురళి, ప్రజా ప్రతినిధులు ఇందిరాల త్రివేణి, ఇందిరాల లక్ష్మి, నాయకులు పాశం వెంకట్ నారాయణ, పిట్టల నాగేశ్వరరావు, రేపాక వెంకన్న, జనార్ధన్ రావు, పట్టణ కమిటీ సభ్యులు. వీరయ్య , వెంకన్న ,ఎల్క సోమయ్య గౌడ్, చింతకాయల పర్వతాలు, నక్కన పోయిన సాంబయ్య, పాశం వీరబాబు, మీసాల వీరబాబు, జంగాల పుల్లయ్య, ఎస్ కే జానీ మియా, గుండు సైదులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య కార్తీక వన సమారాధన లో ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు పసుమర్తి చందర్రావు



కల్లూరు నవంబర్ 10(జనం సాక్షి) ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులుగా ఇటీవల నూతనంగా ఎన్నికైన కల్లూరు పట్టణానికి చెందిన పసుమర్తి చందర్రావు ఖమ్మం జిల్లాలోని పలు మండలాల్లో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన కార్తీక వన సమారాధన కార్యక్రమాలలో పాల్గొన్నారు. జిల్లాలోని నేలకొండపల్లి, బోనకల్లు, మధిర, కల్లూరు, సత్తుపల్లి మండలాల్లో ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు పసుమర్తి చందర్రావు పర్యటించి ఆయా మండలాల్లో జరిగిన కార్తీక వన సమారాధన కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు.నేలకొండపల్లి వనసమారాధన కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దోసపాటి చంద్రశేఖర్, పట్టణ సంఘం అధ్యక్షులు రేగూరి హనుమంతరావు, జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరామ్ తాతయ్య పసుమర్తి చందర్రావును పూలమాలలు శాలువాలతో ఘనంగా సత్కరించారు. అదేవిధంగా బోనకల్లు వన సమారాధన కార్యక్రమంలో బోనకల్ మండల అధ్యక్షులు చేదే వెంకటేశ్వరరావు, మధిర వన సమారాధన కార్యక్రమంలో మధిర మండల అధ్యక్షులు చారుగుండ్ల నరసింహమూర్తి, పట్టణ అధ్యక్షులు వనమా కిరణ్ కుమార్, కల్లూరు వన సమారాధన కార్యక్రమంలో కల్లూరు మండల అధ్యక్షులు అనుమోలు శ్రీనివాసరావు, పట్టణ అధ్యక్షులు చలువాది నగేష్, సత్తుపల్లి వనసమారాధన కార్యక్రమంలో మండల అధ్యక్షులు వందనపు సత్యనారాయణ, పట్టణ అధ్యక్షులు సోమిశెట్టి శ్రీధర్ పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పసుమర్తి చందర్రావును ఘనంగా సత్కరించారు. ఆయా మండలాల్లో జరిగిన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పసుమర్తి చందర్రావు మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మండలాల ఆర్యవైశ్య సంఘాల బలోపేతానికి కృషి చేస్తానని, సభ్యత్వ పెంపు నమోదు కార్యక్రమం చేపడతామని, బీద ఆర్యవైశ్యులకు అండగా ఉంటానని పేర్కొన్నారు.

# చెత్తను తొలగించండి మహాప్రభో!

**కొర్ర కిషన్ నాయక్**

**సమాచార హక్కు చట్టం రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు**





దేవరకొండ, నవంబర్ 10(జనంసాక్షి) అధికారుల అలసత్వం,అధికారుల మొండ వైఖరితో గ్రామాలలో పారిశుధ్యం పేరుకుపోయిందని సమాచార హక్కు చట్టం రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు కొర్ర కిషన్ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిండి మండలం నగర దుబ్బ తండా నుండి కొత్త తండా గ్రామపంచాయతీకి వెళ్లే ప్రధాన రహదారిపై పేరుకుపోయిన చెత్తను, పెంట కుప్పలను తొలగించాలని మండల అధికారులు ఎంపీడీఓ, ఎంపీఓ, మండల ప్రత్యేక అధికారి ల దృష్టికి తీసుకెళ్లిన అధికారులు స్పందించడం లేదని పేర్కొన్నారు. గత 20 రోజుల నుండి డ్రైనేజీ కాలువల్లో చెత్తాచెదారం చేరి రోడ్డుపై మురికి నీరంతా వస్తుందని స్థానికులు వాపోతున్నారు. రోడ్డుపై నడవడానికి వీలు లేకుండా పోతుందని తండావాసులు తెలిపారు. విష జ్వరాలు ప్రబలుతుంటే అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ పట్టించుకోవడంలేదని, ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన న్యాయం జరుగలేదని ఆవేదన వ్యక్తం చేశారు.వ్యర్థాలు, చెత్త రోడ్డు పక్కనే పేరుకుపోయిన స్థానికులు, వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,దోమలు వ్యాప్తి చెందడంతో రోగాల బారిన పడుతున్నామని అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఏదైనా అంటు వ్యాధి వచ్చినప్పుడు మాత్రమే అధికారులు హడావుడి చేస్తున్నారని,రోడ్లపై చెత్తచెదారం వేసినవారిపై చర్యలు తీసుకోవడంతో పాటు పారిశుధ్యాన్ని మెరుగుపరచాలని అని ఆయన కోరారు. ఆ గ్రామ పంచాయతీ కార్యదర్శి కూడా పట్టించుకోవడంలేదని అని ఆయన విమర్శించారు. రోడ్లపై చెత్త, పెంటకుప్పలను వెంటనే తొలగించలని అపారిశుధ్యంతో పాటు డ్రెయినేజీ వ్యవస్థ కూడా అంతంతమాత్రంగానే ఉన్న వాటిని వెంటనే మెరుగుపరచాలని కోరారు. సిబ్బందితో పూర్తి స్థాయిలో పనులు చేయించే పరిస్థితి అధికారుల్లో కనిపించడంలేదని అని ప్రభుత్వాలు, పాలకులు మారుతున్నా గ్రామాల్లో పరిస్థితి మారడంలేదని, ఆ మేరకు ఎవరూ చర్యలు తీసుకోవడంలేదని అని ఆయన అన్నారు.ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి గ్రామంలో పారిశుధ్యాన్ని మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుని, డ్రెయినేజీ వ్యవస్థ సక్రమంగా ఉండేలా చూసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా, రోగాల బారిన పడకుండా చర్యలు తీసుకోవాలని కోరారు .

# వినయ్ ఛాలెంజర్ జిమ్ ను ప్రారంభించిన ఇల్లందు శాసనసభ్యులు

## నేటి కాలంలో వ్యాయామం ఎంతో అవసరం: ఇల్లందు శాసనసభ్యులు శ్రీ కోరం కనకయ్య



ఇల్లందు, నవంబర్11(జనంసాక్షి): భద్రాద్రి కొత్తగూడెం ఇల్లందు పట్టణం: ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని 22 వార్డులో వినయ్ ఛాలెంజర్ జిమ్ ను ప్రారంభించిన ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య మరియు ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర రావు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి కాలంలో ప్రతి ఒక్కరికి వ్యాయామం చాలా అవసరం అని తెలిపారు. శరీరం దృఢత్వంతో అనేక ప్రయోజనాలు ఉంటాయని తెలియజేశారు. యువకులే కాకుండా ప్రతి ఒక్కరూ జిమ్ కు రావాలని వ్యాయామం చేయాలని తెలిపారు. గత రెండు శతాబ్దాలుగా జిమ్ నీ నడిపిస్తూ సినీ ఆర్టిస్టుల గాను ఆర్మీ పోలీస్ జాబు లలో సత్తా చాటేలా చేసి మరల అత్యాధునిక పరికరాలతో నూతన హంగులతో అంతర్జాతీయ పరిణామాలతో జిమ్ ను ఏర్పాటుచేసి పట్టణ ప్రజలకు అందుబాటులోకి తెచ్చిన సినీ ఆర్టిస్ట్ అంకె పాక వినయ్ మరియు 22వ వార్డు కౌన్సిలర్ అంకెపాక నవీన్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో ఇల్లందు డిఎస్పి చంద్రభాను సీఐ సత్యనారాయణ , జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్ 24 వార్డుల మున్సిపల్ కౌన్సిలర్లు కాంగ్రెస్ నాయకులు సిపిఐ సారయ్య గారు సిపిఎం కిరణ్ 22వ వార్డు ప్రజలు కడారి నటరాజ్, మధుకర్, శ్రీధర్, సతీష్ పాసి, నాజీమ్, మహేష్, ఐలోని తదితరులు పాల్గొన్నారు.

**షేక్ యుకుబ్ పాషా, చాంద్ పాషా ఆధ్వర్యంలో**

# ఉచిత కంటి పరీక్షలు నిర్వహించిన లయన్స్ క్లబ్ హైదరాబాద్




ఇల్లందు, నవంబర్11(జనంసాక్షి): ఇల్లందు మండలం ఆర్ అండ్ ఆర్ కాలనీ నందు షేక్ యాకుబ్ పాషా ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్ష వైద్య శిబిరమును నిర్వహించిన లయన్స్ క్లబ్ అఫ్ హైదరాబాద్ షెఫర్డ్, శ్రీ సత్య లయన్ చారిటబుల్ కంటి హాస్పిటల్ చైర్మన్ లయన్ డాక్టర్ రొయ్యూరు సురేష్, సెక్రటరీ లయన్ డాక్టర్ ధారావత్ రెడ్డి నాయక్, నేత్ర వైద్య సహాయకులు అంగోత్ అఖిల్. పట్టణ కేంద్రాలలో, గ్రామాలలో ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి పేదలకు, వృద్ధులకు అందుబాటులో ఉండే విధంగా ఉచితంగా, తక్కువ ధరలకే కాటరక్ట్ సర్జరీలు చేస్తున్న శ్రీ సత్య లయన్ చారిటబుల్ కంటి హాస్పిటల్ మానుకోట వారు. ఆదివారం రోజు ఇల్లందు మున్సిపాలిటీ ఆర్ అండ్ ఆర్ కాలనీ, జెకె కాలనీ నందు సుమారు 300 మందికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఉచిత కంటి పరీక్షలు, ఉచితంగా క్యాటరాక్ట్ ఆపరేషన్లు చేస్తూ మహబూబాబాద్ జిల్లాలో మంచి పేరు సంపాదించిన శ్రీసత్య లయన్స్ చారిటబుల్ కంటి హాస్పిటల్ వారు ఇల్లందు పట్టణ కేంద్రంలో ఉచిత కంటి పరీక్ష శిభిరంను నిర్వహించారు, ఈ సందర్భంగా శ్రీ సత్య లయన్స్ చారిటబుల్ కమిటీ హాస్పిటల్ చైర్మన్ లయన్ డాక్టర్ రొయ్యరు సురేష్, సెక్రటరీ లయన్ డాక్టర్ ధరావత్ రెడ్డి నాయకులను అభినందించిన షేక్ యాకుబ్ పాషా. ఈ సందర్భంగా ఉచిత వైద్య శిబిరం ఉద్దేశించి షేక్ యాకూబ్ పాషా, ప్రముఖ జర్నలిస్టు షేక్ చాంద్ పాషా మాట్లాడుతూ శ్రీసత్య లయన్ చారిటబుల్ కంటి హాస్పిటల్ వారు నిర్వహిస్తున్న కంటి పరీక్ష శిబిరన్ని ఇల్లందు పట్టణం 12, 13 వ వార్డు ప్రజలు విజయవంతం చేయాలని, ఇలాంటి క్యాంపులు శ్రీసత్య లయన్ చారిటబుల్ కంటి హాస్పిటల్ వారు నిర్వహించి, ఈ ఉచిత కంటి పరీక్ష వైద్య శిబిరం కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అఫ్ హైదరాబాద్ షేపార్డ్ చైర్మన్ లయన్ డాక్టర్ రోయ్యూరు సురేష్, సెక్రటరీ లయన్ డాక్టర్ ధారావత్ రెడ్డి నాయక్, ఇల్లందు మండలం డాక్టర్ మురళి కృష్ణ, షేక్ యాకుబ్ పాషా, షేక్ ఇమ్మామ్, షేక్ జానీ, షేక్ చాంద్ పాషా, షేక్ శిరాజ్, శ్రీనివాస్, ఏఎన్ఎం జోన్నాడా సింధు, సుమలత, ఆశ విమల, అంగన్వాడీ టీచర్ మల్లికాంబ, ఆయా బానోత్ సుభద్ర, శ్రీ సత్య లయన్ చారిటబుల్ కంటి హాస్పిటల్ నేత్ర వైద్య సహాయకులు అంగోత్ అఖిల్, పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ భూక్యా మోహన్ నాయక్, సూపర్వైజర్ రమేష్ పవర్, యూత్ నాయకులు పాషా, పాసి చిన్న బాయి, కాలే విజయాకర్, ఉమా మహేశ్వర్, షేక్ హుస్సేన్ బీ, షేక్ జుబేదా బేగం, షేక్ మహబూబి, ఇల్లందు 12, 13 వ వార్డు ప్రజలు ఉచిత కంటి వైద్య శిబిరంలో పాల్గొని విజయవంతం చేశారు.



# దేవాలయ కట్టడాన్ని పరిశీలించిన టిటిడి అధికారి

**టిటిడి దేవస్థానం నుండి విగ్రహాలను అందించేందుకు కృషి**

పెన్ పహాడ్ నవంబర్ 10 (జనం సాక్షి) : మండల పరిధిలోని గాజుల మల్కాపురం గ్రామంలో దాతల సహకారంతో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సీతారామాంజనేయ దేవాలయ కట్టడాన్ని తిరుమల తిరుపతి దేవస్థానం అధికారి సేవాలాల్ నాయక్ ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దాతల సహకారంతో ఈ దేవాలయాన్ని కోటి రూపాయలు వ్యయంతో నిర్మించడం అభినందనీయమని అన్నారు, ఈ దేవాలయంలో విగ్రహాల కోసం పరిశీలన చేయడం జరిగిందని జనవరి మొదటి వారంలో విగ్రహాల ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం చేపడుతున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ బండి అనిల్ కుమార్ రెడ్డి ద్వారా తెలుసుకున్నారు. విగ్రహాల కోసం తిరుమల తిరుపతి దేవస్థానానికి 20 శాతం కాంట్రిబ్యూషన్ అమౌంట్ చెల్లించినట్లయితే 80శాతం తిరుమల తిరుపతి దేవస్థానం నుండీ కాంట్రిబ్యూషన్ అమౌంట్ చెల్లించి సుమారు మూడు లక్షల వ్యయం కలిగిన విగ్రహాలను ఈ ఆలయంలో ఏర్పాటు చేసే, సీతారామ, ఆంజనేయ, లక్ష్మణ, బలిపీఠం టీటీడీ దేవస్థానం ద్వారా అందిస్తారని తెలిపారు. దీని దృష్టిలో పెట్టుకొని ఆలయాన్ని పరిశీలించడం జరిగిందన్నారు. ఆలయ ప్రాంగణం తిరిగి గర్భగుడి, ఆంజనేయ ఆలయం, పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. జనవరిలో నిర్వహించనున్న విగ్రహాల ప్రాణ ప్రతిష్ట అంగరంగ వైభవంగా చేయాలని కార్యాచరణ ప్రణాళికను చూపించారు సీతారామాంజనేయ దేవాలయానికి మేము విగ్రహాలు మొత్తం ఇస్తామని హామీ ఇస్తూ తన రిపోర్ట్ ను తిరుమల తిరుపతి దేవస్థానానికి పంపించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బండి అనిల్ కుమార్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు బండి రామకృష్ణారెడ్డి, బండి గిరిధర్ రెడ్డి, శ్రీరామ్ రెడ్డి, కమిటీ సభ్యులు వీరారెడ్డి, తదితరులు పాల్గొన్నారు...

# తిరుపతి ట్రస్ట్ బోర్డ్ మెంబర్ నర్సిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన టిడిపి నేత అజీమ్



భద్రాచలం, నవంబర్ 10 (జనం సాక్షి) తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్ట్ బోర్డు మెంబర్ గా నన్నూరి నర్సిరెడ్డి ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నియమించిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు ఎస్.కె అజీమ్ ఆదివారం హైదరాబాదులోని ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శ్రీ సీతారాముల వారి ప్రసాదాలను తిరుపతి ట్రస్ట్ బోర్డ్ మెంబర్ నర్సిరెడ్డి కి అందజేశారు.